AR
182

BHAMAKALAPAMU

Editor

P. Jayamma M.A. M.Phil. (Ph.D)

General Editor

K. Damodaran M.A.

G.O.M.L. PUBLICATION NO. 442
TELUGU PUBLICATION NO. 63

BHAMAKALAPAMU

Editor

P. JAYAMMA, M.A. M.Phil. (Ph.D.)
Telugu Pandit
GOVT. ORIENTAL MANUSCRIPTS LIBRARY,
CHENNAI -5.

General Editior

K. DAMODARAN, M.A.,
Director
ARCHAEOLOGY DEPARTMENT
CHENNAI - 113.

Price : Rs. **39/-** (C) G.O.M.L.

1999

ప్రభుత్వ ప్రాచ్యలిఖిత భాండాగారం పబ్లికేషన్ నంః 4 4 2

తెలుగు పబ్లికేషన్ నం ః 6 3

భామా కలాపము

ఎడిటర్

పి. జయమ్మ, ఎం.ఎ., ఎం.ఫిల్(పి.హెచ్.డి)

తెలుగు పండిట్

ప్రభుత్వ ప్రాచ్య లిఖిత భాండాగారం

చెన్నై-౫

జనరల్ ఎడిటర్

కె. దామోదరన్, ఎం., ఎ.

పురాతత్వ శాసన నిలయం

చెన్నై-౧౧౩

వెల రూ : **39**/-

(సి) జి. ఓ. ఎం. ఎల్.

౧౯౯౯ .

MUSIC AND DANCE IN ONE PERSON: AN EVIDENCE IN SANGAM AGE

Dr. S. SOUNDARAPANDIAN,
M.A., M.A., B.Ed., Dip. Skt., Ph.D.,
Curator
Govt. Oriental Manuscripts Library
University Library Building
Chennai -5.

Nowadays a dancer, normally, does not indulge in vocal music and a singer does not exhibit interest in dance. Sometimes, one goes to an extent of execrating another.

This was not the case with the people of Sangam age (Circa. 2nd C. B.C.), as far as Tamil sool is concerned.

In those days, a dancer must be knowing vocal music also, In fact, she would dance while she hereself was singing.

Now, let us throw light on the Sangam evidence.

It was a shivering cold weather . Rain season had just ended. The area was Madura. Queen of Pandian Naduncheshian was expecting the return of her husband. Her maid toook an instrument called yaazh and gave temper to its strings by caressing them on her fleshy bossom. She them set tune in the yaazh. She was, says the sangam Tamil song, a dancer as vocalist, thus.

" The woman dancers set the tune
In the instrument yaazh fine
which is having black stem
caressing the strings on bossom "

(Nedunalvaadai, 67-70)

Sangam Poet Nakkirar had so described.

This backdrop is to be understood first, before we understand the dancer - singer in pre 20th c. folk dramas and carly 20 th c. films.

Coin with two sides !

Herein are present two unpublished folk ballads, one is Satyabhamavesha katha, another is Bhamakalapam.

Central theme of these two exquisite pieces is the love quarrel between Bhama and Krihsna.

Bhama sends some messages to Krishna asking the maids to bring Him back to her.

Though the story is a known one, the genre is interesting and abounds variegated informations boosting further researches.

- **Dr. S. SOUNDARAPANDIAN,**
M.A.(Tamil), M.A.(Eng.), B.Ed., Dip. Skt., Ph.D.,
Curator
G.O.M.L.
Chennai -5.

సత్యభామ కథా సంగ్రహం

భామా కలాపములో సత్యభామ తన చెలికత్తెతో శ్రీకృష్ణుడు కనిపించుట లేదు, ఏ యింతిని గూడి నన్ను మరచాడో తెలియదు. రుక్మిణి మాయలో పడి నన్ను మరిచాడు. నెమలి పింఛంగా పుటియుంటే ఎడబాయక ఎల్లప్పడు అతని శిరస్సున అంటిపెట్టుకొని యుందును. వేణువుగా పుట్టియుంటే ఎల్లప్పడు అతని అధరామృతం జుర్రుకుందును. కౌస్తుభమణిగా పుట్టి యుంటే అతని కంఠమందు అలంకరించి యుందును. ఆడ జన్మ ఎత్తే కంటే అడవిలో మ్రానై పుట్టుటే మంచిదని సత్యభామ చెలికత్తెతో చెప్పచున్నది.

శ్రీ కృష్ణుడు విశ్వకర్మచే నిర్మింపబడిన కేళికా గృహమున ఉన్నారు అని తన చెల్తికత్తెను ద్వారకా పట్టణమునకెళ్లి తెమ్మని చెప్పెను. చెలికత్తె శ్రీకృష్ణుని తీసుకొని వస్తే సత్యభామ ఏడు వారాల సొమ్ములు ఇస్తానని చెప్పెను. మొదట నగలన్ని ఇస్తానని చెపుతు ఒక్కో వారానకు ఒక్కో అధిపతిని గురించి చెప్పెను. ఆదివారపు భూషణానకధిపతి భాను డధిపతి, సోమవారపు భూషణానకధిపతి చంద్రుడు, మంగళవారపు భూషణానకధిపతి అంగారకుడు, బుధవారపు భూషణానకధిపతి బుధుడు, గురువారపు భూషణానకధిపతి బృహస్పతి, శుక్రవారపు భూషణానకధిపతి శుక్రుడు, మందవారపు భూషణానకధిపతి శనీశ్వరుడు అని చెపుతు ఆయా నగలను ఆయా రోజున ధరించి పూజ చేస్తే బలం కలుగుతుందని గ్రహాల స్థితిని చెపుతు నగలు ఇవ్వరాదని చెపుతుంది. రాగిడీ బిల్ల యిస్తానుగైకొని వేగమే పోయి శ్రీకృష్ణుని తోడితెమ్మని చెప్పెను.

చెలికత్తె కూడ సత్యభామతో సొమ్ములు ఇవ్వకుంటే నే వెళ్లేది లేదని చెపుతు ఒక్కో నగకైగొనెను. దీనిలో ఈ యిద్దరి సంభాషణ రమ్యముగా వర్ణింపబడినది.

సత్యభామ తన చెలికత్తెతో నగలు ఇవ్వరాదే అని చెప్పగా చెలికత్తె నగలు ఆడదానికి అందము నగలు ధరించి వెళ్లితే శ్రీకృష్ణుడు వస్తాడు. లేకపోతే నేను వెళ్లనంటుంది. దానితో సత్యభామ నగలన్ని అలంకరించి, బంగారు చీర కట్టి,

జలతారు రవికె తొడిగి, కస్తూరితిలకం తీర్చి, ముద్రికానవాలిచ్చి, అక్క రుక్మిణిని క్షేమమని అడిగినట్లు చెప్పవే అంటు కోపముతో మరల మాట మారుస్తుంది. అక్కడికి వెళ్ళి అక్కడి విశేషాలను వివరంగా చెప్పమని చెలికత్తెతో చెప్పెను. చెలికత్తె అంతఃపురానకు పోయెనో లేదో, విభునికి నా మాటలు అందెనో లేదో అని సత్యభామ చింతిస్తుంది. దాసిరాకుండుటచే సత్యభామ ఆమెను శత్రువుగా భావించును. దూతిక అంతఃపురాన్నుంచి రాగానే రమ్మని పిలిచి గోపాలుడున్నాడా ఏమన్నాడే అని సత్యభామ అడుగుతుంది. జగడాల మారి నారదుడు సుగంధపుష్పం తెచ్చి రుక్మిణి కిచ్చి సత్యభామను అందరిలో అవమానపరచినట్లు చింతించును. ఆ పువ్వు విషయమ్పై మిత్ర వింద, జాంబవతి లక్షణ, కాళింది, భద్ర ఎంత కలహంబు పెంచుదురో అని సత్యభామ ఆలోచించును. ఆడ పుట్టుక అధమమైన పుట్టుక, ఏడేడు జన్మాలకు వలదనియు, వకరింట జన్మింపచేసి ఇంకొకరు పాలు చేసిన ఆ బ్రహ్మకు ఏల దయ లేదనియు, అత్త మంచిదనం, వేపాకు తియ్యదనం, కత్తి మెత్తని తనం కలదా అనియు, భక్తిలేని మొగుడైతే సవతులు తోడి కోడండ్ల చిన్నచూపు చూసెదరనియు, తోడబుట్టిన వారు తొంగి చూడక యుంటే చుట్టు ప్రక్కల వారు వగతురనియు, యిన్ని దినముల సవతులందరిలో శ్రీకృష్ణుడు కడు గౌరవంబున చూసి యిప్పుడు కనిపించుట లేదని సత్యభామ చెలితో చెప్పెను. సత్యభామ లోపలికెళ్లగా తన చెలులతో ఎవ్వరిని రావద్దని చెప్పి గదిలోపలికెళ్లగా శ్రీకృష్ణుడు వచ్చి సత్యభామను తలుపు తియ్యమని ఎంత వేడినను తలుపు తియ్యదు.

శ్రీకృష్ణుడు వేడినంతనే తలుపు తీయగా గోపాలుడు లోనికెళ్లి సత్యభామను అనునయించును. ఎంత బతిమాలినను సత్యభామ శ్రీకృష్ణుని చూడకయుండును. అంతట శ్రీకృష్ణుడు సత్యతో నీవు మాటాడవలెను, నీవామపాదముతో తన్నినను సిగ్గు లేదు అని శ్రీకృష్ణుడు ఆమె పాదాలు వత్తబోయెను. సత్య కోపముతో పిల్లి కనులు మూసి పాలు త్రాగుటెల్ల వారికి తెలియుట లేదా అటు వలనే నంగవలె వచ్చి వగలు పన్నగ తెలియునులే కృష్ణా అని చెప్పెను. మగవారు అందితే తల, అందకపోతే పాదాలు పట్టుకుంటారు అన్నది. శ్రీకృష్ణుడు ఎంత బ్రతిమాలినను సత్య వినదు. నారదు పుష్పం ఇవ్వగా దానిని రుక్మిణికిచ్చిన విషయాన్ని ఎవరో చెప్పియుంటారు దాని వలన సత్య

కోపం వహించిందని తలపోస్తాడు. రుక్మిణికి వక్కపువ్వునే యిచ్చాను. దానికే యింత కోపమా పారిజాత వృక్షాన్నే దెచ్చి నీ వనంలో పాతుతాను, నన్ను కనికరించమని శ్రీకృష్ణుడు సత్యతో చెప్పి ఆ వృక్షాన్ని తెచ్చుటకు గరుడ వాహనారూడుండై యింద్ర పట్టణానకరిగెను. కథ యింత వరకేయున్నది.

తర్వాత సత్యభామపై మన్మధుడు సుమ బాణాలు వేసినట్లు భ్రమసి మన్మధుని సత్య దూషించును. చంద్రుని చల్లనికిరణాలను తనపై ప్రసరింప చేయవలెనని దూషించును. ఇంతటితో ముగుస్తుంది.

రెండవ కథలో సత్యభామ తన పుట్టుకను గురించి తన చెలితో చెప్పెను. ద్వారకానగరంలో సత్రాజిత్తుడనతనికి వరపుత్రినై జన్మించాను. అతనికి సూర్యుని యందు అనురాగము. దానికి మెచ్చి సూర్యుడతనికి వరశమంతకమణి వరదుడై సత్రాజిత్తుకివ్వగా దానిని యింటిలో బూజింపదొడగెను. అచ్యుతుడు ఆ మణిని యిమ్మని అడుగగా సత్రాజిత్తుడు లోభియై యివ్వననెను. ఆ మణిని సత్రాజిత్తుని తమ్ముడు ప్రసేనుడు ధరించి గుర్రముపై ఎక్కి అడవులకేగగా సింహం అతనిని చంపగా మార్గమున జాంబవంతుడు ధీరుడై ఆ మణిని తీసుకొని వెళ్లెను. శ్రీకృష్ణుడు నింద బాప గుహలోకెళ్లి ఆ మణి కోసం జాంబవంతునితో యుద్ధము చేయగా దివ్యదృష్టితో అవతారమూర్తి అని తెలిసికొని మణిని కన్యకామణిని దెచ్చి శ్రీకృష్ణునికి ఇవ్వగా శ్రీకృష్ణుడు సత్రాజిత్తుకిచ్చెను. సత్రాజిత్తు అందరు మెచ్చగా సత్యభామతో ఆ మణిని శ్రీకృష్ణునికి ఇవ్వగా ప్రేమతో చూస్తుండెను. రుక్మిణి, జాంబవతి, మిత్రవింద, భద్ర, కాళింది, లక్షణ, మొదలైన వారందరితో నన్ను ప్రేమతో చూచును. నేడు శ్రీకృష్ణుడు ఏ సతిని కూడియున్నాడో నా పేరు సత్యభామ అను మాధవి అను తన చెలితో చెపుతుంది. సత్యభామ, శ్రీకృష్ణుని రూపాన్ని వర్ణిస్తూ శకునాలు మంచివి దేవకి మా అత్త, వాసుదేవుడు మామ, బలభద్రుడు బావ. మా అందరి కన్న రుక్మిణి పెద్దది అని మాధవతో చెపుతుంది. శుక పికలు పసిడి కంటెలు కలియబల్కె, కుడి సంకబాహులదరె, నడి వీధిలో బ్రాహ్మణులిద్దరు ఎదురైరి. ఒకనాడు శ్రీకృష్ణుడు సత్యభామతో ఇద్దరిలో అందమైన వారెవ్వరని అడుగగా నేనే అని బదులివ్వగా

శ్రీకృష్ణుడు కోపగించి నాతో మాట్లాడ లేదని సత్యభామ చెలితో చెపుతుంది. శ్రీకృష్ణుడు కోపగించుకోగా సత్య బ్రతిమాలుతుంది. ఏ స్త్రీని కూడినన్ను మరెచెనో అని చింతిస్తుంది.

శ్రీకృష్ణుడు చిన్న ప్రాయంలో దాపిన చనుబాలు ద్రావి దానిని హతమార్చెను. మూడవ నెల శకటంబును గూలదన్నెను. పూర్వము ఎవరి కూటమి ఎడబాపితినో ఆ పాపం నాకు తగిలెనమ్మా. ఆడ జన్మ ఏడేడు జన్మాలకు వద్దు. పతులను ఎడబాయకుండ సతులెట్టి నోము నోచిరో అది తెలిపితే నేను చేస్తాను. పుట్టిన వారికెంత బలువైతిని. భూ భారం మోయు పతికి బలువైతిని. స్వామికి నాపై దయ ఏల కలుగలేదు అని మాధవిని సత్యభామ శ్రీకృష్ణుని వెతకి తీసుకొని రమ్మని తొందరపెడుతుంది.

ఈ కథలో కూడా సత్యభామ మాధవికి అన్ని సొమ్ములిచ్చెదను, కాని ఒక్కో నగకు ఒక్కో వ్రతం పేరు చెప్పి ఇవ్వలేనంటుంది సత్యభామ. శ్రీకృష్ణుని తోడి తెచ్చి పవ్వళింప చేసి ఎక్కడికెళ్లాడో చెపితే విని ఆనందిస్తాను. దీనిలో కూడా మొదట కథ మాదిరిగానే సత్యభామ మాధవితో చెపుతుంది. సత్యభామ చెలితో చెప్పచున్నది. స్వామిని ఎడబాసిన నా ప్రాణాలు నిలువవు అని చెప్పవే. రుక్మిణి పంచన చేరి సంపెంగలు, మొల్లలు భూషణా ధరించి చదరంగమాడగా చూచినేనెట్లు వోర్తునను. ఈ కథలో అక్కడక్కడ శ్లోకాలు, సీస పద్యాలు చోటు చేసుకున్నాయి. సుమతీ శతకంలోని పద్యాలు, దూతికలక్షణం ఉన్నాయి.

ఈ కథలో కడపట దుర్ముఖినామ సంవత్సరం, ఆషాడ భృగువారం సాయంత్రం వరకు కొటికలపూడి వెంకన కొమాళ్ల భామాకలాపం పుస్తకం నిడుదవోలు వెంకట్రావు వ్రాసినది అని యున్నది.

సత్యభామ వేష కథ

1. ఆట భాగవతము సత్యభామా వేషం, విరహపు కథ

1. శ్లో॥ శతగావహతా విప్రశత విప్రహతాస్త్రియాం
శతస్త్రీయాహతా బాలాశతబాలహతానృతాం

ఓశమ్మా। శతగావసూతా విప్ర। ఓశమ్మా నూరుగోహత్య
చేస్తే ఒక బ్రహ్మ హత్య చేసినంత పాపమే ఓశమ్మ
శత విప్రవహతాస్త్రియాం। ఓశమ్మా నూరు బ్రహ్మ హత్యలు
చేస్తే ఒక స్త్రీ హత్య చేసినంత పాపమే ఓశమ్మా।
శతస్త్రియా హతాబాలా। నూరు స్త్రీ హత్యలు చేస్తే
ఒక శిశు హత్య చేసినంత పాపమే ఓశమ్మా। శతబాల
హతానృతాం। ఓశమ్మా।నూరు శిశు హత్యలు చేస్తే
యెంత పాపమో। ఒక అపద్ధమాడితే అంత పాపమే ఓశమ్మా।
అదిగనక। సత్యవాక్యోదృఢవ్రత: ఓశమ్మా సత్యవాక్యమే
భూషణమే ఓయమ్మా। వరయువతి భూషా సుగుణతాం।
వరశ్రేష్ఠమైనటువంటి యువతీ। తరుణీయువతిస్సమే।
యిత్యమర: । యువతీ స్త్రీలకుయేమి భూషణమే ఓశమ్మా।
మనోభూషాహర్షం। మనో । స్వాంతంహృ
న్మానసం మన: । ఇత్యమర: । మనో । మనస్సుకు । ఏమి
భూషణమే ఓశమ్మా। హర్షం। సంతోషంగా ఉండడమే
భూషణమే ఓశమ్మా। మధు సమయభూషాపికకులం।
మధు। వసంతే చైత్రకోమధు. ఇత్యమర: । మధు । వసంత
కాలానకుయేమి భూషణమే ఓశమ్మా. పికకులం
కోకిల: పికయిత్యపి। ఇత్యమర: । ఓశమ్మా కోయలలేభూషణమే
ఓశమ్మా। సభాభూషావిద్వాన్. ఓశమ్మా సభాస్థలికియేమి
భూషణమే ఓశమ్మా॥

2. శ్లో॥ విద్వాంసః కవయోభట్టాగాయకః పరిహాసకా
ఇతిహాసపురాణేన సభాసప్తాంగ లక్షణం
విద్వాంసః। విద్వాంసులున్న। కవయః। కవీశ్వరులున్న।
భట్టః। భట్లున్ను। గాయకః। సంగీతపాటకులున్ను। పరిహాస
కా। పరియాచకులున్ను। ఓశమ్మా। ఇతిహాసపురాణ
యుక్తముగా। సభాసప్తాంగ లక్షణములు వుండవలెను। గనక
సభాస్థలికి పండితులే భూషణమే ఓశమ్మా
ఓశమ్మా మరిన్ని విన్నావటమ్మా॥....

3. శ్లో॥ నక్షత్రం భూషణం చంద్ర నారీణాంపతి భూషణా
పట్టణం భూషణం రాజా విద్వాంత్రై లోక్యభూషణం
నక్షత్రం భూషణం చంద్ర। నారీణాంపతి భూషణం।
ఓశమ్మా ఆకాశమందున నక్షత్రములు మాత్రమే వుండి
చంద్రుడు లేకుండా వుండెనా యెంతకళాహీనంగా వుండెనో।
నారీణాం। స్త్రీలకు। పతియెడబాసి వుంటే అంత కళా
హీనంగా వుండునే ఓశమ్మా। పట్టణం భూషణం రాజా।
ఓశమ్మా పట్టణానకు రాజు లేకుండా వుండెనా। రాజు లేని
రాష్ట్రమని మహాకళాహీనంగా వుండునే ఓయమ్మా।
విద్వాంత్రై లోక్యభూషణం। ఓశమ్మా విద్వాం।
పండితుడు। త్రైలోక్య భూషణం। మూడులోకాలకు
పండితులే భూషణమే। ఓశమ్మా। సకల గుణభూషావితరణం!
ఓశమ్మా। సకల గుణాలకువితరణ గుణమే భూషణమే
ఓశమ్మా॥.....

4. సీ॥ విరులు ఝుల్లన వ్రాలితురుము మూపునవ్రాలి।
ఆనందతాండవం బాడగాను।
తళుకుతళుకున చెవులతాటంకములొనర్చి।
మెరుగు చెక్కిళ్లపై మెరయగాను
కమనియ్య నవరత్న కంకణంబులమ్రోత।
కాముకేళికి తాళగతులుగాగ
కుచకుంభములమీదకులుకు ముత్యపుసరుల్

ఇరువుగాలుయ్యాలలూగగాను
సఖులు రతికేళిపెలసిన చందమెరిగి
తన్నుపై కొన్నయామేలుదలచడాయె
వన్నె మీరంగద్వారకావాసుడైన
చిన్ని కృష్ణునిదేరమ్మ చెలియలారా

5. సీ॥ మునుపటివలె వాని చనువు గద్దని నేను పలికితినొక మాట భామలారా
ఆ బుద్ధిగలదాననైతినా విభునేలపోనాడకుందునో పొలతులార
యీపాటి మాటనేనెరిగితే వానితో। వాదేలచేతునో వనితలార
కొమ్మరో వాడునా కొంగుబంగారంబు విడిపోయినట్లాయెవెలదులార
ము॥ ఓశమ్మా కొంగున మూటగట్టుకున్నటువంటి బంగారం విడి
పోయినట్లాగె యుండెగదమ్మా
రాడునా మీద కోపించి రవ్వకాడు అలుక తప్పేమి
చేస్తినో యడుగరమ్మ
చోరుతరమూర్తి దేవతా చక్రవర్తి రమ్యగుణధామ
కావేటి రంగధామా

6. దర్వు - ఆటతాళం॥

ఏమీసేతునమ్మా। నా వల్లనే రామేమమ్మా। ఏమి।
ఏ యింతినీ గూడి ఎలమితోనున్నాడో యేమిసేతునమ్మా॥ ఏమి॥
నిన్ననూ వాని మీద। మోహము చేతాను నేను। మోము మో మూనజేర్చి
మునిపంటను చురుకంటను మోవినొక్కగానె ఆహానొచ్చెనాని
అలగిపాయె వాడు। యేమి సెతునమ్మా॥
కలకంఠిరో వాని నేను కసి దీరను కౌగలించి మనుసాయె
నేమగువానేడుమన వీటు విని నా మొగని దోడితేవే యేమి సేతునమ్మా॥
నల్లనీ వాడోయమ్మా నా ప్రాణాసఖుడమ్మా కొమ్మ
నీవె బొమ్మాగోపాలారాయుని తోడి తేగదవమ్మ! యేమి సేతునమ్మా॥

7. ద్విపద రమణిరో కృష్ణుండు రాడాయెననుచు
భ్రమనొందినట్టి యా బ్రతుకేల సతికి
తడబడు మాటల తత్తరపడుచు

నడువగలేను వోయువిదరోవినవే

సమకట్టినా పాపజాతి దైవంబు
కమలాక్షినా పూర్వకర్మ మెట్టిదియొ
తలయెత్తి చూడనందరిలోన యిపుడు
గలుగదు హర్షంబుగాను సిగ్గిడిచి
పలుగాకి వాడొాట పణతినేనెరుగ
తగవెరుంగక యిపుడు ధర్మంబు విడిచి
పగబట్టు యీ రీతి ప్రతిబంధమిపుడు
చేసినందుకు యేమిసేయుదు నింక
మాయదైవంబు యీ మర్యాదచేసె
యే యుపాయంబుయిక మేమందు నింక
నిముషంబునను బాసి నిలువడెచ్చటను
యిమ్మహినెవ్వరు యిట్లుసేయుదురె
నాపెన్నిధానమా నా భాగ్యరాశి
వేదన బొందినే వెతల బొందగను
యీ తీరునను బాసియిట్లుండదగున
హోనందనంద నా హో కృష్ణదేవ
హోయశోదా పుత్ర అంబుజనేత్ర
హో దేవకీ సుత హో ప్రాణనాథ
వలపులు వేరాయె వాంఛ ఘనమాయె
అని యిట్లు వగచుచు ఆ సత్యభామ
మనసున వెరగంది మరియు నిట్లనియె

6. దర్వు. అటతాళం।
తాళాగలనాటవే। ఓయమ్మా నేతాళాగలనాటవే।
తాళగలనాటె తరుణీరోయీ వేళ జాలి గొల్పివన మాలి రాడాయెనె। తాళగ॥

7. బోటి తగునాటవే। నీతోడు ముమ్మాటికి టయేచెనే। వాటాల గంధి
సయ్యాటాలదగిలి నాకూటామెదలచడే పాటిఘనుడొ కానీ॥ తాళ॥

మందు తలకెక్కనే అయ్యయ్యో యేమందు రాడాయెనె।
యిందిరాధవుడీ చందాము వాడానిముందుదెలసి
తెగేహమందునుండజేతు। తాళ॥
ఎంతో వింతగదే వోయమ్మా వాడెంతోజేసెగదే। కాంతు జనకుడిటు
పంతాము చేతాను।
యింతిని గూడినాచెంతకు రాడాయె। తాళగల॥

భృంగములుగూసెనే చెలంగి సారంగములుడాసెనే
అంగన రోమంగళాద్రీశుడైన భుజంగశైనుడు కానుంగొనడాయెనే।
తాళగలనా॥
చక్కెరమో వివాడు బహు చక్కని వాడు ఖగేంద్ర వాహనం
బెక్కిన వాడు నన్ను దయనేలిన వాడతిముద్దు నిద్దపుం
చెక్కులవాడు భక్తజనసేవితుడో చెలురార నా సఖుడెక్కడ
దేని యింట వసియించెనో నేనికనేమి సేయుదును

8. సీ॥ బంగారు మేడలో రంగైనహేమకు రంగంబులున్న పెరుంగునమ్మ
అంగనామణిమేడ ప్రాంగణంబుల భృంగ సంగీతమున్నడెరంగునమ్మ
చంగట కోయల్‌పొంగి కోయని కూయభంగపరచుటనేనెరంగనమ్మ
శృంగారముగ తేనెలుంగార పల్కులలొంగజేయుటనేనెరుంగనమ్మ
శింగిణీవింట శరముదొాణంగి పొంగి కుంగి చంగావి పైటదొాలంగనేసె
వనితనీ వేగి ద్వారకావాసుడైన చిన్ని కృష్ణుని దేరమ్మ చెలియలారా

9. సీ॥ ప్రాణేశుడొాడిగేటి పావాలునైతినా అతని పాదములనేనంటి యుందు
శౌరి చేనున్నయా శంఖంబునైతినా నృపతి అధరమునేనుగ్రోలుచుందు
వైజయంతికి నేను వనమాలనైతి నావాని వక్షమునందు వదలకుందు
పంకజనాభునికి పాన్పునైతి నా చెలికాని యురమునజేర్చుకుందు

10. ము- ఓశమ్మా విన్నావటమ్మా। స్వామి వారి పాదములను అంటి వుండేటట్టు

గా పావాలుగానైనా। అధరోష్ఠమందు వుంచి పూరించేటువంటి
శంఖమును గానయినా। వక్షస్థలమందున వుండేటువంటి
వనమూలికగానయినా। దైవము పుటించడాయె గదమ్మా।
స్వామి వారు శయనించి వుండేటు వంటి పాన్పుగానయినా
పుట్టించినట్టు అయితే నా యొక్క యురస్థలమందున వుంచి
యడబాయకుండా వుందును కదమ్మా....
యేవిసేయుదు విభుడు నేడలగినాడు కంట నిద్దురయిూరేయి
గాననైతి అతివ నీవేగినా ప్రాణనాథుడైన బాలగోపాలు
దేగదే భామ నేడు

11. దర్వు - ఆటతాళం॥

తాళనియదె మోహము। అక్కనను తాళనియదే మోహము।
బాలయాలయిూ పూలవాలలాడి చాలాగ పన్నీరు జల్లుకున్న
గాని । తాళనియదే మోహము॥
చూడారెచురుకూ చందమామ వేడిమికరుకు। తరముగాని మోహ
భరమూన జాజులు సురులిందు జోడించి వురిబోసుకున్నాను। తాళ॥
కమ్మ విలుకాని। తూపులమేను సొమ్మసిల్లినీ। ఝుమ్మాని తుమ్మెదలి
మ్ఘ్మాగ గూయగాయమ్మె గుబ్బల రొమ్ము గుమ్ముకున్న గాని।
తాళనియదే మో॥
సరిసారి తలరే నా మాటాలు గురిశాయగదరే। చేడె నేడెనెల్లి పూడి
శౌరిదాయ। రాదాయెనింక నేనే రీతివేగింతు। తాళనియదే మోహము॥

12. ద్వి- ఈ వసుంధరలోన యిటువంటి వెతలు
ఎవ్వరికైనను యెందైనగలదె
నా వంటి భామకు నగుబాటలాయె
నా వంటి చెలికింత నాటకంబాయె
మల్లడిగొనుచుయా మరుపాటుగుండె
ఝల్లని మదిలోన జాలిమేలాయె
యేణాంకముఖులారయే మిసేయుదును

ము... ఓశమ్మా విన్నావటమ్మా శ్రీకృష్ణస్వామివారు హంస
తూలికాతల్పమందున శృంగార రసజ్ఞ భావం చేత
ఓశమ్మా నన్ను లాలించి। సోలించి సొక్కించి। చాలా

నమ్మించి ఆ మందుల మారినా సవతియైన రుక్మిణితో కూడి
వున్నాడేమొగదే ఓశమ్మా। యెంత ధైర్యం తెచ్చుకుందా
మన్నా తోచదే ఓశమ్మా॥

13. ద్వి- ఆడపుట్టుక పుట్టి అడలింతలేక
పోడిమితో తల్లిపాదిగిట నుండి
యిన్నాళ్లు యేచింత యెరుగక వుంటి
పెంళ్లి పెద్దలటంచు ప్రేమతో వచ్చి
పెండ్లంట చేసిరి పెక్కంౖడు గూడి
పిన్న నాడే పెండ్లిప్రేమతో జేసి
తల్లితంౖడులబాపి దయ యింతలేక
తొలిదొల్తనత్తింట దోసిరోయమ్మ

ఇట్టి తక్కరి గొల్ల తగులుగాజేసి
పాయకయే ప్రొద్దు పతులతో గూడి
కలసియుండేటి వాని కలయంగ నియక
యడలు చేసిన ధాతకిపుడు నా వుసురు
కట్టి కుడుపకపోదు గదవమ్మ అమ్మ

14. దర్వు- ఆదితాళం॥

లలనా చిలుకల నాదము వినగలనా వలపెటువలెదా చెదనూ।
లలనా। అక్కనేతాళగలనా॥
మురళిరవంబుల మోహపెట్టినను అరమర చేయక మరు
లుకొంటినో। లలనా॥
హారములా సవిహారము కేళి విహారము మేనివయూర
ములాయెను। లలనా॥
నాళికి మరునిశయాళికితేటి గయాళికి యింత విరాళికి
తాళనె। లలనా॥
పిక్కటిల్లునా బిగి గుబ్బలు విభునక్కునజేర్చక మక్కువ
తీరద లలనా లలనా॥

। 5. కందార్థాలు-

అదని గదయని మదనుడు। సదమదమణగంగజేయసమయ
మిదని తుమ్మెద కొదమ కడుపులను।
పదపదమని నా మీదికతడు పంపించెనమ్మా
అవి వచ్చినన్ను గుంపించెనమ్మా। పంపీన తుమ్మెద గుంపూలు
మదనూని పంపూన వచ్చి ఝుళిపింప
సాగె నయ్యో యేమిసేతు ॥

పాయంబెర్ధం బాయెను।
కాయజుపూ బాణములమేనుగాయ ములాయెన్
తోయ జముఖిని ముసముయుగ।
మాయెను విభుదోడితేవె! మద గజయానా। నేనేమి సేయు
దునే వోచానా॥ కుదురైననాగబిబ్బ గుబ్బాలవాని
రొమ్మదు మాక కంటికి నిదుర రాదే మంద మద గజయానా
రస్తాలు కట్టు మనుచును। హస్తాక్షరముల మనోజుడత్యుగ్రుండై
దస్తకులు చేసి పంపేశి। రస్తానేనివ్వలేను వాని రమ్మనవే। వాని రమ్మనె
మోహమ్ము చేత విరహమ్ము యెక్కువలాయెనమ్మ యేమిసేతు। వాని రమ్మనమే
అదిగో చంద్రుడు బొడముచు। గదిశెమ్మలయానిలుండుగరి మెతోవీచెన్
గొదగొని తుమ్మెద కదుపులు। పదరుచు నాయెదుటామ్రోసె

పంతాము జేసి। మదనుడునా చెంతాను డాసీ
వంతుకెక్కిన పుష్పశరములు వింతలౌనా చనూబంతుల వంతుజేసెను
యింతిరో వీడింత హంతకుడగుటనిక్కము। పంతాము జేసి।
చెలువుడు విడనాడుటని। శ్చలమిదినొసటి వ్రాలు సవరించెనయా
తలకొట్లమారి బ్రహ్మకు నెలతలపు సురంటు నమ్మనీ రాజనయనా।
యేలాగు వానిరాత్తిరికయినా। గారవించి వేడుకతోడి తెచ్చితె।
ఆరూడి ముత్యాల హారమిచ్చెద ముద్దునీరాజనయనా

। 5. విరహంబణపగలేనె। సరసీరుహనేత్రులారసామికినాపై
మరుపేలబుట్టెనయ్యయొ। మరుగేహము చెమ్మగించె మదను కటారీ।
నెజెల్లా వోసుద తీమిటారీ।

మదవతీ భద్రాద్రి రాముడు మానుగారెంటాలపతియు।
అదనెరింగి యుమదనకేళిలో ముదమొప్పగ సలిపెనాతో। మదనూ కాటరీ॥

। 6. ద్వి-

వేడుక మీరంగవివ్వంబునందు
జోడెడ బాయక సుఖములొందుచును
పోయిన చోటికిపాసగంగ వచ్చు
పాయక తిరిగేటి పక్షిగానైతి
పగలు రేయును యెడబాయక యుందు
జలజాక్షి నెమలి పింఛంబుగా నైతి
చెలువుగా నాతని సిరసుపై నుందు
పొలతిరో వేణునై పుట్టంగనైతి
పట్టుగా అధరామృతంబుగ్రోలుచును
మగువరో కౌస్తుభమణినిగా నైతి
కలకంఠినా తని కంఠంబునందు
ఇందులో వకటిగా విభుడు గల్పింప
కెందుకు బుట్టించె యీ యాడుతనము
అడవిలో వక వృక్షమై యున్న మేలు

। 7. దర్వు- ఆదితాళం

అమ్మలార యీ దిమ్మరి విభుని గుణంబులకికనేనమ్మ వెరతునోయమ్మాలా॥
మందరగిరిధరుడందముతో ఆ యిందు వదనగూడిందురాడెవోయమ్మా॥

। 7 ఝుమ్మని తుమ్మెదలిమ్ముగ గూయగరమ్మని నన్నాతడాదరించడో।యమ్మాలా॥
మాటికినిటువలె పాటి దప్పినను బూటకములుచేయనాటదాయెనో। యమ్మా॥

। 8. సీ-

చెలికాడు నన్నింత చేరితే యెత్తింతు పద్మాక్షి గుడి మీద పసిడి కుండ
చల్లగా ప్రాణేశుడెల్లినను గూడితే అభిషేకమొనరింతు అభవునకును
ఈ ప్రొద్దు శౌరినా యింటికి వచ్చితే ఆదివారములుందు అర్కునకును

వేల్పులకు మ్రొక్కి యీ రీతి వేడుకొనగ తలపు లీడేర్చునెందొక్క దైవమైన
వనితనీ వేగి ద్వార కావాసుడైన చిన్ని కృష్ణుని దేరమ్మ చెలియలార

౧౯. సీ.

నను అడంపుటకు జేసిన తలకొట్ల మారజునకు నేడెతప్పకనా
వుసురంటునమ్మ
అవనియీ కాన్పు కన్నందుకు మా తల్లితండ్రులకీ ఘోషతప్పదమ్మ
వెదకి యీ మనువుగావించిన పన్నపెద్దలకు నా క్షోభ తప్పదమ్మ
ఎడబాసినన్నిట్లు యిడుములబెట్టిన విభున కీదూషణ విడువదమ్మ
యీరకేయిట్లు వకరిని దూరనేల। తగదు యిటువంటి నా వెర్రి
తనముగాక
వసుధలోపల నెంతటి వారికైన। తన పురాకృత కర్మంబు దప్పనటరే

౨౦. దర్వు- ఆదితాళం

కందర్పాజనకూని। కాకలకూవోరు వలేనే। వోరువలే
నమ్మా। నే తాళలేనే
అందముతోడమిళిందము కమలమరందము గ్రోలు చుసందా డి
పరచెను కందర్పా॥

౨౦. ఎందుకు నామది చిందరవందర లొందజేసి తానెందుకు రాడే। కందర్పా॥
దర్పముచే కందర్పుడుయేచెను సర్పవైరి వాహనునను గూర్పవె। కందర్పా॥
మంగళగిరి సారంగ వరదుడా యంగన గూడిక నుంగొనడిప్పుడు। కందర్పా॥
కులిమితో వల్లూరి కృష్ణునికి కోలిక లొగగేటి శౌరినిదేగదె! కందర్పా

౨౧. ద్వి-

ఓశమ్మ బూరుగవున్న చందమున
హోసరసుని బాసి అహహనే నుండుటయు
ఏ దేవునకు ప్రీతియెవరు మెచ్చుదురు
పోవమ్మ వోయమ్మ పుత్తడి బొమ్మ
వింటివాతలకు బాసిన వెంట్రుకెటునుండితేనే
పండు వెన్నెల చిచ్చులోపల జొచ్చు దాన
పన్నీటి వార్ధిలో పడనురుకు దాన
తేనె చక్కెర నూరి తెగువ చేసేదాను
సూనపర్వతమెక్కి సోలుదుగాన
యేదెపువ్వుల దండ పురిగొందునేను
సరివారువిని గేలి చేయనా వంటి
తరుణి బ్రతుకుటయెట్లు తత్తలరెవరో కొమ్మ

౨౨. ము-

ఓశమ్మా విన్నావటమ్మా। మొగవారిని నమ్మరాదు గదమ్మా॥
ఓశమ్మా నాతోటి స్వామి వారు అత్యంత అనుకూలంగా వున్నట్టు వుండి
అల్లదాని యింటికి। యవరె। యెరుగవటే। మందలమారినా సవతి।
రుక్మిణి। దాని యింటికి నేను చూస్తు వుండగా గంధ కస్తూరి
పరిమళద్రవ్యాదులు అలంకరించుకుని ఆభరణ భూషితుడై
మహావయ్యారంగా వెళ్లుతూ వుంటే। నేను అడ్డగించుకుని పైన వున్న
బంగారు
చెరుగుల చెంగావి దుప్పటి చెంగు పట్టుకునేటప్పటికి। నన్ను విదిలించి
నేను నీ యింటికి రాను పొమ్మనెనె। నేను యెంత వేడుకొన్నా
వాని మనసు కరుగదాయ గదమ్మా॥

౨౩. దర్వు - ఆది తాళం ॥

రాను పొమ్మంటే నామనసు రంపాన గోసీనట్లాయె నమ్మాలారా
నేనెంతో విన్నాపించిన వాని మనసు కరుగదాయె। నమ్మాలారా।
పాయా మురారీ నాడు యే పాపాము నేనెరుగనైతి నమ్మాలారా।
పాయమా నేటి పాపము ప్రతిబంధామ్మై వెంటానంటే। నమ్మాలారా
కాయాజాని పూబాణములుగా లాములాయెనామేన నమ్మాలారా
తోయా జాగర్భానితా లంద్రుంచననేటికి బుట్టించె నమ్మాలారా
వట్టి ఆ సాలింతేకాని వలపు నాపై నిలుపాడాయె నమ్మాలారా
పట్టూగ విఠలేశ్వరుడు భాగుగా నన్నేలడాయె నమ్మాలారో

౨౪. సీ- శ్రీ పాదముల వాని శిరిని దాల్చినవాని నాభి పద్మమువాని నల్లవాని
పీతాంబరమువాని పీనపక్షము వాని కౌస్తుభమణి వాని ఘట్టివాని

నలుభుజంబుల వాని నందకుమారుడనిగలవా నిశంఖ చక్రములవాని
యేలిన వాని శ్రీ కృష్ణ నామమువాని గల వాని తామర గంటువాని
మణి కిరీటముగల వానిమంచివాని వేడుకలుమీర నెప్పడుగూడకున్న
స్త్రీల బ్రతుకింకయేమనిచెప్పవచ్చు బాలగోపాలు దేవమ్మ పద్మనయనా
మోమును చందమామ బోలెడుగదా భర్తమోవిపచ్చి పగడమమ్మ
కడమ కేమి వచ్చెగానిమా లక్ష్మినివాసుకన్నులింతలేసిగదవే।

25.ము- ఓ శమ్మా స్వామి వారి కన్న చక్కని వారున్నారటమ్మా॥
కాంతాయనవలసియంటివిగా కాస్వర్గమర్త్య పాతాళలోకములోననెంత
అరసిచూచినగాని వోయమ్మ నాడు వల్లభునివంటి చక్కని వారుగలరే
చంద్రుడన్నను పాండు జనితంబు వానికి దర్పకుంటడంటుమాదగ్ధపాది
దేవేంద్రుడంటు మాదేహమంతల యుకన్నులభవునిజూడ విగంబరుండు
పద్మజునెన్ను చోభగోత్త మాంగుండు అరవియత్యంతకౄరుడరయ
మర్త్యులెన్నజరామరణులు పాతాళలోకులావిషధారులునుతలంపు
గాన నన్నిటనిష్కళంకప్రమూర్తినామనోహరుకైన నున్నారటమ్మా
ఆ జగన్మోహనాండౌగయామురాకరిచక్కదనమే మిచెప్పేను యక్కలారా

26. దర్వు - అటతాళం॥
దిమ్మారి మదనూడు చిమ్మి రేగి నన్ను తమ్మి తూపులనెద
గుమ్మసాగెనో। యమ్మ లారనే। తాళలేనే। తాళలేనే।.....
సొగసైన వెన్నెల జిలుగు చందమామా॥ మిగులరేయుపట్టపగలు చేసెనో।
యమ్మాలారనే। తాళలేనే॥........
తలపూనదయమాలిచెలవూడు సుదతీనివల చూటకలనైన
తెలియనైతినో। యమ్మలార॥
పతియైన ద్వారకాపురిగోపాలూడురతికిరమ్మనిరాకరవ్వచేసెనో
యమ్మాలారనే। తాళలేనే ....శ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీ ....

ఆటభాగవతం సత్యభామ వేషకథ వనవిహారం

27. ము- ఓ శమ్మావిన్నావమ్మా నిన్నటిరాత్రి శ్రీ కృష్ణ స్వామి వారున్ననేనున్నూ।
యే కశయ్యతల్పం మీదను పవ్వళించియుండగా తలచవలెసేవో
పరాకుననేనో। హోరాధాయనెనెవోశమ్మా। అనగానే నాకోపం

పట్టజాలక పందిటిలో అయిదువుండే టట్టు చేసి నేను ఆవలిమో
మైపవళించి మళ్లి తిరిగి చూస్తె ఆగపడడాయెగదమ్మా।.......

దర్వు - అటతాళం।

28. ప్రాణానాధూని జూపారమ్మా। వోయమ్మాలారా॥ ప్రాణానాధునీ।
చానలారసూమబాణూనివేదనమానదాయ దాయబూనినేడునా॥ ప్రాణా॥
కలకంఠామూలురొదలూ చేయ। నల్లడల కళ్కిచిలుకాలు
చిమ్మరేగి కూయా। తలిరాకువాడి ములుకూలు మరుడుబూనివ్రేయా
చల్లానిమలయానిలమూబలువేంద్రమూగడాయ। నేతాళలేను।
కలసిమెలిసి నరుకూరిపురంబున నెల కొని కౌగిట నలమి
సుఖించిన॥ ప్రాణానాధూని జూపారమ్మా॥

29. ము- ఓ శమ్మావిన్నావటమ్మా। స్వామి వారు పొన్నల యెందేవున్నారో
పొగడలయెందేవున్నారో। కేళికాగృహాలయెందెవున్నారో। వోశవమ్మా
వెదకుదామటే......
చెలువుడిన్నాళ్ళునువ్వుల కలగి నాతో చెలగియుద్యానవనమున జేరి యందు
గాన గానేడుమనము శ్రీఘ్రమున బోయి వెదకివొత్తము రారమ్మ వెలదులార
ము- ఓ శమ్మా। స్వామి వారు కేళీ వినోదంగా విహరించి తిరిగేవనం
యొక్క శృంగారము విన్నావటమ్మా.......

30 ద్వి- బదరికా కర్జూరపనస కర్పూర
కదలి కాఘన సారఘనసహకార
కదలిజంబీరశ్రీగంధములార
మదనమందార చన్పక కోవిదారముల
నాదిగల భూజముల చక్కదనము
వలనొప్ప నింతని వర్ణింపరాదు
పూచిన పొన్నలు పుడమిపై వ్రాలి
కాచిననిమ్మలు ఘనభూజములును
అల్లిన తీవెలు అలరుజొంపములు

పెళ్లు మీరిన శోక పృథివి రుహములు
ఒక చెంతబలు వింతలొదవు పూబొదలు
ఒక వోరలను గొర్వంకలటెంకు
నొక దిక్కునను సొక్కు చుండు కోకిలలు
అలరారునలరులునకుఝుంకారములను
యేతరు మూలములను జూచినను
పుప్పొడి దిన్నెలు పొసగు కర్పురాము
కుప్పలపైని జారిన పుప్పుతేనె
శలయేర్లుగా మరి జగముపై బారు
ఫలములు కడువేరు పనసలు గలిగి
కొంకొక కెందమ్మి కొలనులలోన
పంకళదళముల పైని బాయకను
రాజహంసలు కడురవములుచెలగి
కరమొప్పు చున్న శృంగార వనంబు
చేరియా బిత్తరి చెలువంబు హోంతకారి
దీనాలా పగతి యిట్టలనియె

యాలఅటతాళం

31. రాధాకూచ కుంభా పారిరంభా విలోలానాయాపా । రాధమూ
గాచీననుబ్రోవారా । ఓ । గోపాలా కృష్ణా । సాధులానేచామేలాటా రా
ఎందూ బోతీవిరానందననందనా నీదూ వదనార! విందముగా చీనను బ్రోవారా । ఓ । గోపాలా కృష్ణా । యెందు కూమోడీ చేసేవురో
నీ పొందూ బాసీనే నొక్క నిముషా మూతాకాలేనీది । నీచిత్తా
నాకెరుకాగాదటరా । ఓ । గోపాలా కృష్ణా । నీ ముద్దు మోమైనా జూపావేరా ।
సీ – చూడరే చెలులార శోభనా కారుని పాదలలో యేమైనా వొదిగి నాడో

32. వెదకరే చెలులూరా వెన్నుడీ పూచిన పొన్న మానుల మీదనున్నవాడో
అడుగరే చెలులార అంబుజాక్షుని రాకతెలియగా వృక్షజాతులను
నెల్లపిలువరే చెలులారా లలితుడీ చెంగల్వ కొలనుల చెంగటనిలిచి నాడో
రాజితం బైన చేతులో రత్నమట్టి । సరవి చెయి జారిపోయిన చందమునను
ప్రాణ విభుడెందుగడిసెనోగా నియత నియేవిధంబున కనుగొందు నేలతాంగి
హోనలినాక్షహోనిరుపమాన సహోకరుణా సముద్ర

హోదీన శరణ్య హోసు కవిబ్రధీను తహోనవనీత చోర
సన్నానమొకింత లేక నను మన్మథు బారికిద్రోచిపోతివయ్యో
నెరనమ్మియుంటియెటు జోతివిరాకికురించి నిర్దయన్

దుర్వు త్రిపుట

33. ఎందుబోతివియెందు బోతివి యెందు బోతివిరానందా । పూర్ణేందువదనా
ప్రతాలోకానంద నాగోవిందా॥ యెందు బోతివి ।,,,,
అందెలాచప్పడూ యింతైనావినరాదు ॥ ముందు దోచదు నీతోటి
ముచ్చటాడా దీరదు । కందువాతో నిన్ను జూడ కకనూగోనారాదు ।
అందముగను నిన్నుజూడక అపుడె ప్రొద్దుబోదు । యెందుబో॥
వేణు నాదమునేడు నావీనులా పై నానదు ॥ ప్రాణ నాయక నిన్ను జూడక
పదవీ చేకూడదు ॥ ప్రాణములు మిముపూజ చేయక తాపమేమో మానదూ ।
నాణెముగను నిన్ను గూడక నామనసూ నిల్వదూ । యెందు।
రాధికాలోలుడావగుచురావోయీ వేళనూ । మాధవానేనీమీది
మక్కువావిడజాలనూ । వేదలుడిపి నన్ను గావు మి వెంకటాకవిబాలనూ।
శ్రీధరే శాచెన్న కృష్ణా చేరరాయీవేళనూ । యెందుబోతివి ॥

34. సీ – పున్నాగ కానవేపున్నాగ వందితు తిలకంబ కానవేతిలకనిటలు
ఘనసారకానవేఘనసారశోభితుబంధూ కకానవేబంధు మిత్ర
మన్మధ కానవేమన్మధాకారునివంశంబకానవేవంశధరుని
చందన కానవే చందనా శితలు కుందంబ కానవేకుందరదను
ఇంద్రభూజమకానవే యింద్ర విభవు । కువలవృక్షమ కానవేకువలయేశు
ప్రియక పాదపకానవేప్రియ విహారు అనుచు కృష్ణుని వెదకిరయ్యబ్జ ముఖులు

35. సీ – లతలారుగుచ్ఛ శోభితులార కానరే మాధవుండైనట్టి మాధవునను
అళులార సుమరజోవకులార కానరేమాధవుడైనట్టి మాధవునను
ఫణులార భృత శిరోమణు లారా కానరే మాధవుండైనట్టి మాధవునను
జరులారా కుంజ మంజరు లార కానరేమాధవుండైనట్టి మాధవునను
గగన చెరులాగ కానరేగగన శిరుని । కువలయములార కానరే కువలయాక్షు
జలధరములారా కానరే జలధరాంగు । కుధరకు చలారకానరే కుధరధరునీ

36. సీ - మానినీ మన్మధ మాధవుగానరే । సలలితోద్దార వచ్చకములార
సలలితోద్దార వచ్చ కవైరి గానరేసుందరోన్నతల తార్జనములార
సుందరోన్నతల తార్జన బంధుగానరేఘనతరల సదశోకంబులార
ఘనతరల సదశోకస్ఫూర్తిగా నరే నవ్వరు చిరకాంచనంబులార
నవ్వరు చిరకాంచన కీరీటు గానరే గహనపదవి కురవకంబులారా
గహనపదవికురువకవిలాసుగానరే । గణి కులారబారు గణికులారా

37 సీ - జనులార భోగి భోజనులార కానరే మామ నోహరుడైన స్వామినిపుడు
పళులార వెల్బు జవ్వనులారా కానరే మామనోహరుడైన స్వామి నిపుడు
సరులారపద్మకేసరులారకానరే మామనోహరుడైన స్వామినిపుడు
ఘనులార వృక్షసంఖములార కానరే మామనోహరుడైన స్వామి నిపుడు
దళములార గిరీంద్రకందళములార శుకములార ప్రపుల్ల కీశుకములార
మామనోహరుడైనట్టిస్వామి నిపుడుగానరేయంచుపలికెనమ్మీననయానా

దర్వు ఆదితాళం
మాధావుగానరేమామ్మాల భ్రమయించి రాధికతోయందురాడు గదమ్మ
అర్జునతరుపులార అలమాపుల నీడకర్జూర గుంపులారా। కానరే కృష్ణుని । మాధావు ॥
నీల వర్ణుడమ్మ నీ పేరింటి వాడు రాధకురంగమారాడు గదమ్మా । మాధవు ॥
శృంగారమ్మైనట్టి శ్రీతులసీ యెందునమంగళమూర్తిమీ మాటూ నలేడో। మాధావు ॥
పొగడదగువాని కానరే పొగడలారా ।యీడెరుంగని విభుజాడడీడెలార
మొల్లమగు కీర్తివాడెడి మల్లెలార । సురల కధిపుని కానరే శుకములార

దర్వు ఆటతాళం
38. నేడు శ్రీ పతి యిందురాడూ గదా । వన్నె కాడు మీ మాటూ నలేడుగాదా।
శౌరిపోబడిదెలుపాలేరు గదా । మానరుకూరిహరిజాడతియ్యారుగా ।
నేడు శ్రీ పతియిందురాడూ గదా ।
అవనిమీ కీర్తినే గొని యాడు చుండు । చెలగినాప్రాణములు మీరు నిలపినట్లు
ఇంత మాత్రముననను కరుణించిమీరు । సరసిజాక్షుని జూపరే తరుపులారా
అల్లిన తీగెలార చెలువారఫలించిన నిమ్మలారా
శోభిల్లెడు జులారవెసబెర్కొని పూచిన పొన్నలార
ఓ మల్లికలార కుసుమమంజర లారమొరాలకించి
నా వల్లభుజూపరే కృతవతుంసునిమీ కతిపుణ్యమబ్బెడిని

39. సీ - అదెనందనందునుండంతర్ధితుండయ్యెపాట లీతరులార బట్టరమ్మ
హెలావతుల కృష్ణనేల బాసెదవని హేలా తిలకలారయడుగరమ్మ
వనజాక్షుడి చటికి వచ్చిదాగడుగదా చూతమంజరులార చూడరమ్మ
మని నీమదనుతోమారాకలెరిగించి మాధవీలతలార మాన్పరమ్మ
జాతిసతుల బాయజాడయెహరికిని జాతులారదిశల జాటరమ్మ
కదళులారపోయి కదలించి శిఖిపించ జూటుదెచ్చి కనులజూపరమ్మ

40. సీ - మందార కానవేమందస్మితా నను ఖదిరంబ కానవేఘననిభాంగు
చూతంబకానవే పీతింబ్రలీలనుమధుధ్యమ కానవేమధుర భాషు
ఖర్జూరకానవే కర్బరం విద్వేషు పాటలి కానవే భక్తు పోషు
కాదంబకానవేవేదాంత వేద్యుని జంబీర కానవే అంబుజాక్షు
కృష్ణ జూడరేమెలైన కీర్తి మీకుగలుగునేమాకుప్రాణంబునిలిపినట్లు
వనరసాంబ్రాజ్యములుమాకుయొసగినట్లు బూరుహము లార
పరవుపకారులారా

ము । ఓ శమ్మా। యిక్కడ కొంచం జాడలు అగపడుతూ వున్నవే

41 దుర్వు ఆదితాళం
నీటనరమణుడు నేనును జోడై పాటలు బాడిన చోటిదె బోటి ।
నెమ్మి ప్రియూడునన్ను రమ్మాని కపురంపుతాంబూలమిచ్చి తావీదె తరుణి।
తఃత్తలమనినేలనలగిన పాదాముల కుచెలువుడు మొక్కిన యిరువిదేతరుణీ ॥
ఓ శమ్మా ॥ ....
ఇందిరేశుని నమ్మియున్నందుకెల్ల । చెలియ వాడెంతజేసెనే చెలియాలారా
నిండు కౌగిటయున్నట్టె యుండి జరిగె । అహహకృష్ణుని మాయ
లేమందుమమ్మ

42 దర్వు ఆటతాళం ॥
ఏమి దెలుపుదునె ఓయమ్మ నేనేమిదెలుపూదునే ॥ యేమిదెలుపుదు
పారభామాలమరిగిట్లు బామూలుబెట్టూచు నా మాటవినడిక యేమి ॥
చిలుకుమంటే కోపమే । అమ్మయ్యానేనెటు వాలెవేగింతునే
మటుమాయదూవాము మచ్చరింపచెనేమొ । కటికకోగరి కాముగా నాయనా బ్రతుకు!

యేమిదెలుపూదునే॥......
కలికిరోనావిభుని గుణమెరిగీపూవుల లోధారమురీతిని । మెలగూచునే
నెంతో కలకామువాని అలుకాలచేతనే అలసివేసారితి । యేమి ॥
సుదతీరోయన్నాడయిన । అతని మాటకెదురా డియెరుగుగూదూనా
పదపాడి కాశింతపనికి మానరు కూరిమదన జనకుడట్టి విదలళించి వెసెనే ।యేమి ॥

43 సీ- మునుజోడు యెడలు బాపిన పాపమిప్పయడపకచేజాతగుడుచుగాని
పొంధైన కాపురంబులు చిందుచేసి కర్మానుకూలంబుగదియాగాను
పరుల ఆశలు తొలి పరగద్రోచిననాటి దుష్కృతంబిపుడు పొందుగఫలించె
అబ్జభానున్యాయమౌమిత్రబేదంబుపెనచిన విధము ప్రాప్తించుగాని
మిమ్ముదూరటకుయేమి నిమిత్తమమ్మవనజ నేత్రిరోలేకుంటే వరునిబాసి
భావజుని పువ్వుదూపులుబాధచేసి వెతలగందు చుమ్మిమ్ముదూరితినిగాని

44 దర్వు ఆటతాళము ॥
యెందుబాయెనమ్మవాడు । వాడిందురాడు గదనేడు । చూపరమ్మ।
పుణ్యమమ్మా । విరహతాపమెంతో ఘనమమ్మ । వుండివుండనిమానసమ్మా
మనసుండదేమి సేతునమ్మ । చిన్ని పాయంపుగుబ్బాలమ్మా। చేపట్టంగరాదోయమ్మా।
రేపల్లెలోనమహావింత । మీరుమాన్పరమ్మమాచింత ...

45 సీ - వెన్నుడు జడకొద్ది వేయుమన్నప్పండేవూర కేయేమిటికుంటినమ్మ
ఉంటిబోతప్పగానూ హించి కసరునచెలువుడేమిటి కెగ్గుచేసనమ్మ
చేసెబోతావచ్చి చేపట్టకూరకే అతడు నాతో యెందు కలగెనమ్మ
అలగెబోతానంతచలపట్టి నా మీదకలుకదోపకచాటవలెనటమ్మ
సుదతినేడూరకుంటనే చూడవమ్మ తనదు వచనంబువింటినో వినగలేదో
వినియుసిగ్గున బలుకదోవినకనతడు । సుంతపనికిట్లు కసరుగా జూడవలెనా

46. సీ - ఎడలేని తమితోడమీదనిడుకొని తళుకుచెక్కులు చేతసులుమునమ్మ
ఉబ్బుచునాగబ్బిగుబ్బపాలిండ్లపైన నెలవంక చంద్రుని నిలుపునమ్మ
అరమరమానినా అధరిబింబఫలంబు తక్కకమునిపంట నొక్కునమ్మ
మోముమోమున జేర్చి మోహంబు రెట్టింపపెనగులాడుచు ముద్దుబెట్టునమ్మ
వాని సరసంపుమాటలు వాని నెనరువానికౌగిటిలో సుఖవైభవములు

మోదమున వాని నడవళ్లు మోహములు ను చెలియరోనేను యెన్నని
తలచుకుందు

47 దర్వు ఆటతాళము ॥
కలికి కృష్ణుని మోముజూడకావక్క ఘటియైన నేతాళలేని కా ।
అక్కారోనీకు మ్రొక్కేనమ్మా నాచక్కాని సామి నిదేవమ్మా। కలికి ॥...
విరహతాపము చేతగుంది తీసారి తరుణులలో రవ్వ జెండితే కలికి ॥
చెలినాజన్మమెందుకికనూ పువ్వులదండ వురిబెట్టకొకనూ । కలికి ॥
నలిన గర్భుడిట్లు వ్రాసెగా । మానందనందనుడిట్లు చేసెగా । కలికి ॥

ఆటభాగవతం సత్యభామవేష కథ - రాయభారం

48 ము - ఓ శమ్మా స్వామి వారు శృంగార వనములో
ఎంత వెదకినా కనుపించడాయె – గదమ్మా ।
కేళికాగృహాలయందు వున్నాడేమె
వెదకితెచ్చి నాకన్నుల చూపించలేవటమ్మా ॥

49 సీ - తెలించి ప్రాణేశుదెచ్చిన చెలికి నాకనకంబు పంజుల కమ్మలిత్తు
అతని నాచిత్తమున హత్తించి నట్టియా భామకునాచెవుల భవరెలిత్తు
కుస్తరించిన వాని గూర్చిన నాముద్దుసఖియకు నాభిన్నసరములిత్తు
తోయజాక్షుని నేడు తోడి తెచ్చినయట్టి కలికికిరత్న కంకణములిత్తు
మేని భూషణములన్నియు నీకు నిత్తు సఖియ నాపొందుగూర్చి తేజాలునమ్మ
అతివనీవేగి నాప్రాణనాధుడైన బాలగోపాలుదేగదే భామ నీవు

50 సీ భామనాపతితోటి భాసించినా యొక్క క్షేమంబుదెలిపేటి చెలియలేరి
జీవంబుబోకుండ జీవితేశుని దెచ్చి కన్నుల జూపేటి కాంతలేరి
కాముబాణములచే కడు మూర్ఛపాన్పుపై పవళించుమని యేటి పణతులేరి
అతని రూపము వ్రాసి అందాకనాయెదుట చూచుచుండుమనేటి సుదతులేరి
యేలినామీద నెనరున్నవెలతులెల్ల । పగలు సాధించదలచిరేపణతు లెల్ల

వనితనీవేగి ద్వారకావాసుడైన । చిన్ని కృష్ణుని దేరమ్మ చెలియలారా

51 దర్పు ఆదితాళం ॥

రమ్మనేచక్కాని సామినీ ! నామాటవినరమ్మ నే చక్కాని సామినీ ॥

కొమ్మనీకు సొమ్ములిచ్చి నమ్మినేమో సపోతి । రమ్మనే ॥

వెన్నెలాడివాని జూచి వున్నవిధము విన్నవించివాని నన్ను గూర్చితె

సఖిభన్నసరములిచ్చె నమ్మరమ్మనే। చక్కానిసామినీ । ......

ఎమ్మెలాడివానివేగరమ్మనిందు దోడితెచ్చితె సమ్మతముగనీకు

పంజుల కమ్మలిచ్చే నమ్మకొమ్మ । రమ్మనే చక్కాని సామిని ।.........

భాసురాంగిగోపురీపురివాసుడై గోపాలునెడబాసియున్నాడో

వాడచట వోసరోజానయనవాని । రమ్మనే చక్కాని సామినీ

ద్వి- అంత సత్రాజిత్తుఅతిమోదమునను

52 మంతనంబున నొక్కమానిని బిలచి

అక్కరో నన్నింత అలయించనేల

పెక్కులు చదువకప్రియముచే కొనవే

అక్కడ యెవతెపై హర్షించి నాడో

యిక్కడికి నిరాకయిటులున్నవాడు

పోవమ్మ వోయమ్మ పుత్తడి బొమ్మ

యీవమ్మ కానుకయిదిముద్దు గుమ్మ

హర్షమున నామనోహరుడైన కృష్ణు

తురుతుగాగొబ్బునదోడి తెచ్చినను

యీసంపదలు నీవెయిన్నియు నీవె

యీసారి బోయిరాయింతిరో నీవు

53 దర్పు ఆటతాళము

ఘక్కునావిభూనిమోము కన్నులా జూడాగలిగితే ।

చుక్కలారా యని కిపున్నమొక్క ప్రొద్దునుండెదా

రెండుగుబ్బాలానువాని రొమ్ముగుమ్మగలిగితే ।

కొండలారా యునికి పూల చెంళ్లు నేరెండిచ్చెదా

చెన్నుడూ నాచన్నెలా పై క్రొన్నెలా వంకాలుంచితే

కన్నెరోనెలకొ క్కానత్తా మెన్నగానేనుండెదా।

వాని చక్కెరా కెమ్మోవినానాగలీగీతేను ।

పానకాలయ్యాకుచాలా పానకాముచేసెదా

54 ము- ఓ శమ్మా నీవు ద్వారాపురీపట్టణములోకి వెళ్లి స్వామి వారి ఆమూల సౌధములో

దాపలగా వుండెటువంటి పారిజాతపు వృక్షాలు శ్రీ చందనపు

వృక్షాలు మొదలైన అనేక వృక్షజాతములున్నటువంటి శృంగారవన

మధ్యమందున వజ్రవైఢూర్యగోమేధికపుష్యరాగాలుదర్ధగాయ

మానంగావిశ్వకర్మనిర్మించినటువంటి కేళికాగృహములో స్వామి

వారువున్నారు అక్కడికి వెళ్లి స్వామి వారిని తీసుకొని రావే వో శమ్మా

ఆయొక్క కేళికాగృహం విశ్వకర్మ నిర్మించినటువంటి విధముచెప్పె గాని

విన్నావటమ్మా। ....

55 సీ- తగపద్మరాగంబుజగతిపైన మరేంద్ర నీలంపు కూసాల చాలుమీద

ఘనమైన పత్సల కడవత్తులోనరించిలలితమౌ పగడదూలముల మర్చి

కొమరైన చందన గుజ్జులపై జవదంతపు బిగువబద్దలు నమర్చి

మేల్ కుందనపు కమ్ములునువాసపోయించిగండు కెంపురాల పెండెగట్టి

గొప్పవజ్రంపు పలకల కప్పగప్పి । రజితమయమైన గోడ సరాదు గట్టి

పరగకురవిందముల ద్వారబంధములను । మించుటద్దంపుతలుపు చెంచలింపా

56 ము- ఓ శమ్మాయీ ప్రకారముగా వున్నటువంటి గృహములో పలికి వెళ్లి

స్వామివారిని తీసుకువస్తే నా వంటి సొమ్మంతా యిచ్చేనే వోశమ్మా

57 ము- నీకు యెంతసొమ్మున్నదే వోభామా

ఓశమ్మా । నాకు యేడు వారాల సొమ్మున్నదేవోశమ్మా ।

వడసారంయేడు వారాల సొమ్మటే భామా

స్వామి వారు పెట్టింది ఓశమ్మా యేడు పెట్టెలే

ఓ భామామాయింట్లో నువున్నవే పద్నాలుగు వుత్తపెట్టె ముగ్గుపెట్టెతో కూడాను

ఓ శమ్మా వారం వారానికి వకముస్తాదెవోశమ్మా

భామా ఆదివారపు సొమ్మునా కుముస్తాదు చేసి పంపిస్తివానే ను స్వామి వారి

వద్ద కి వెళ్తును ।

ఓ శమ్మా అదియెట్లా అడిగితివేయివ్వరాదే

భామా నేను వెళ్లనూరాదే ॥

౫౮ తే - ఆదివారపు సొమ్ము నీవడుగుటకునుమనసు రంజిల్లయిక నొక్క మాట వినుము
భానుడధిపతియీ భూషణానుమోదిగాన శ్రీకృష్ణడెపుడునను కరుణజూచు

౫౯ ము- ఓ శమ్మా ఆదివారపు సొమ్ముకు సూర్యుడధిపతిగనక ఆ సొమ్ము .
దరిస్తె సూర్యుని యొక్క బలంచేత స్వామి వారు నాయందు
నా చాలా కటాక్షంగా వుండున గనక

౬౦ దర్వు ఆదితాళం ।
సొమ్మివ్వలేనే । ఆదివారపు సొమ్ము అతివానీ కొసగీన !।
ఆదిత్యుకరుణానా యెందునిల్వదు గాని । సొమ్మివ్వలేనే .....
ము- ఓ శమ్మా అదీ యివ్వరాదే ।

౬। తే- సోమవారపు నాటి యీ సొమ్మనీకు । యాయదగుగాని చంద్రుడదీశ్వరుండు
గాననను శౌరిచల్లని గారవమున ।నన్ను మన్నించి ప్రియుడు సమ్మతి గజేయు

౬౨ ము- అమ్మయ్యా సోమవారపు సొమ్ముకు చంద్రుడధిపతిగనక ।
ఆసొమ్ముధరిస్తే చంద్రుని యొక్క బలంచేత స్వామి వారు చల్లని కటాక్షంగా
వుండును గనుక

దర్వు
౬౩ సొమ్మివ్వలేనే । కోమాలీనీకు నే సోమావారపు సొమ్ము ప్రేమనిచ్చిన
వామధాముడు కోపించు సొమ్మివ్వలేనే ॥.....
ము- ఓ శమ్మా అదీ యివ్వరాదే ।

౬౪ తే- ర్భౌమవారపు భూషణపంక్తి వినుము చెలగినీవడుగవచ్చునే కలువకంఠి
కుజుడు నాయకుడైయుండి క్రూరదృష్టి మరచినాయందుప్రియని
సమ్మతి గజేయు

౬౫ ము- ఓ శమ్మా మంగళవారపు సొమ్ము అంగారకుడధిపతిగనక
అ సొమ్ముధరిస్తే అంగారకుని యొక్క బలంచేత స్వామివారు నాయందు చాలా
సౌమ్యతగావుండును గనుక ॥
।

దర్వు
౬౬ సొమ్మివ్వలేనే । అమ్మాలార సొమ్మివ్వలేనే । ర్భౌమవారపు సొమ్ము
భామానీకర్పించు దామన్న కుజుడెన్నిబామూలబెట్టూనో । సొమ్మి । అమ్మలార ॥
ము - ఓ శమ్మా అదీయివ్వరాదే ॥
౬7 తే- కొమ్మ బుధవారమనగను । సొమ్ములెట్లు । యింతి సొమ్ముడుగాచు
తానివ్వకుండ
కతనమున నన్ను రతికేళిడతిముదమున । చెలగిరతిగతుల నాయందు
చెలువుడగుచు

౬౮ ము- ఓ శమ్మా బుధవారపు సొమ్ముకు బుధుడు అధిపతి గనక ।
ఆ సొమ్ము ధరిస్తే బుధుని యొక్క బలం చేత నాయందు స్వామి వారుచాల
కరుణించివుండును గనక ॥

దర్వు
౬౯ ఆ । సొమ్మివ్వలేనే । అమ్మాలారా ! భుధుడు సౌమ్యతాను పూనియుండుగాను ।
బుధవారపు సొమ్ము పొందూగనేనివ్వ । సొమ్మివ్వలేనే ।.....
ము - ఓ శమ్మా అది యివ్వరాదే ॥

7౦ తే- కాంతగురువాసరపు సొమ్ము కలికి వినుము । యింతి సురగురుడధిపతి
యివ్వరాదు
పంపుటరుదుగ జేసినావంపు జేరుచుండుగో పాలుదేవునాచెంతజేరు
ఓ శమ్మా గురువారపు సొమ్ము కు బృహస్పతి అధిపతిగనక ।
ఆసొమ్ము ధరిస్తే బృహస్పతి నాయందు నచాలా అనుగ్రహంగా వుండునుగనుక

దర్వు
7। ఆ । సొమ్మివ్వలేనే । అమ్మాలారా । సొమ్మివ్వలేనే ।గురుతారముగ నాకోర్కె దీర్చు
సురగురుడు గాచునన్ను గురువారపు నాటి సొమ్మివ్వలేనె ॥
ము - ఓ శమ్మా అదీయివ్వరాదే ॥

7౨ తే- తొయ్యలీ శుక్రవారంపు తొడవులడుగ । తగిన కార్యము వినవమ్మదాచనేల

కలికి శుక్రుడు యధిపతిగాగ వినుము కృషదొడుకరావమ్మ కీరవాణి

73 ము- ఓశమ్మా శుక్రవారపు సొమ్ము శక్రుడు అధిపతిగనక
ఆ సొమ్ము ధరిస్తే శక్రుని యొక్క బలంచెక్రిని అన్యోన్యంగా గూర్చును గనక
దర్వు

74. ఆ। సొమ్మివ్వలేనే। అమ్మాలార। సొమ్మి ॥
శుక్రుడు బహుగ్రహవక్రాతలణగించుచెక్రి గూర్చినట్టి శుక్రవారపు నాటి।
సొమ్మివ్వలేనే ॥

ము - ఓశమ్మా అదీరాదే ॥

75 తే మందవారపు సొమ్ము నాకందముగను యింతిభానుజుడదిపతి యిందువదన
నెలతరోనేర్పుమీరంగ నెమ్మి తోడమదనజనకునిదే గదే మధురవాణి

76 ము- ఓ శమ్మా మందవారపు సొమ్ము శనేశ్వరుడధిపతి గనక।
ఆ సొమ్ముధరిస్తే శనేశ్వరుని యొక్క బలంచేత స్వామి వారు నాయందు చాలా
అనుకూలంగా వుండును గనుక

దర్వు

77 ఆ। సొమ్మివ్వలేనే। అమ్మాలారా। సొ ॥ మందవారపు సొమ్ము అందముగ నిచ్చితే.
మందూడునాయందు చిందారపరచూను। సొమ్మివ్వలేనే ॥

78 ము- ఓ శమ్మా అదీ యివ్వరాదే ॥

79 తే - సకల గాత్రములందు మస్తకము హెచ్చు।యట్టి చోటను ధరియించినట్టి సొమ్ము
బిరుదు సొగసుగరాగిడీ బిళ్ల నీవు। తెలియ కడిగిననిత్తు నేనలిన నేత్రి

దర్వు - ఆదితాళం।

80 రాగిడీ నీకిచ్చే నమ్మరమణీగై కొనవమ్మ।
వేగమే పోయిరావమ్మ విభుని దోడితేవమ్మ। రాగి ॥
వలపునిలుపాలేనమ్మ వనిత నీపుణ్యమమ్మ
చెలియా వేగామే పోమ్మ శ్రీ కృష్ణుని దోడి తెమ్మ। రాగిడీ ॥

81 ము- పాపటబొట్టు యిస్తే వెళుతానే భామా ॥
కుంతలనీలననురుచులు గోమ గుమోము పసిండి కాంతులన్
వింతలు చూపు ముత్య ముల విశృత శోభలు యున్మటించి
నత్యంత సువర్ణ రత్న ఖచితం బగుపాపట బొట్టు దాల్చు
శ్రీ మంతుని జూచి కాంతుడు భ్రమంబున జిక్కరేమారు బారికిన్

82 ము- భామాఅన్ని సొమ్ములు ధరించుకున్నాను యిఖనువక్క సొమ్ముయిస్తే
వెళుతానే। ఓ శమ్మా యేమి సొమ్మే। వంకరగావుంటుంది! వో శమా
కొవడలటే కాదేభామా। వేలాడుతూ వుంటుంది। వోశమ్మా
చింతకాయటె। అబ్బోదానికి పులుసున్నదే। దీనికి పులుసులేదే।
మరేమిటే వోశమ్మా। తీసుకుంటూ పెట్టుకుంటూ వుంటారు। వోశమ్మ
తలుపు గొళ్లెమటె। కాదేభామా। మరేమిటే వోశమ్మా।గర్లుగర్లు
గాగుత్తుల గుత్తులుగా వుంటుంది। వోశమ్మావుస్తె పండ్లటే।
ఓ భామావాటికిముండ్లుంటవే। దీనికిముండ్లులేవే। ఓశమ్మా
తగిలించుకుయికిలించుకుంటారు। వోశమ్మా అద్దమటె। కాదేభామా।
రెండు గుండ్లు వకకాడాను। నున్నగాపెట్టుకుంటారు ॥
వో శమ్మా ఘట్టిగాతెలియజెప్పవే। ఆభరణాలకుముక్కుముంగరె భామా।
వోశమ్మా అదియివ్వరాదె। అదియివ్వరాదే।
అదియివ్వ కపోతే నేనె వెళ్లారాదే।
యిన్ని సొమ్ములు గలిగిన సన్నుతాంగి! పురుషవరునకునా హ్లోదస్పూర్తియొసగు
చందురుని బోలు ముఖమునకందముగను। ముంగెర ధరించకున్నను
మోదమగునే

దర్వు ఆటతాళం ॥

83 ముక్కెరగైకొనవమ్మా నీ కు మ్రొక్కేదా వానిందుదెమ్మా।
చుక్కాల శెశిబోలు నమ్మా। నీకుమిక్కిలీ సొమ్మాను కొమ్మా।
అన్ని సొమ్ములు మించునమ్మాస్త్రీలకెన్నిక భూషాణమమ్మా।
కన్నూలహరిజూపవమ్మా నీకన్నాను సఖులెవ్వారమా।
మన్నించుమని వేడవమ్మావోసన్నుతాంగిపోవమ్మా।

౮౪ సీ సఖిమోడిచేసినే శయ్యకరాకున్న ప్రియమ్మైన మాటలబిలుచునమ్మ
అతివ ముచ్చటలాడ హర్షించకుండిన । సరసోక్తుల ను ప్రేమనెరపు నమ్మ
పణతి పాలిండ్లు చేపట్టని వ్వకయున్న । వినయంబుతో బాలవేడునమ్మ
కొమ్మదారతిగోరసమ్మతించకయున్న । యేలు కొమ్మని బతిమాలు నమ్మ
అట్టి విభుడిందురాకుండె అలగినేడు ।యెవతెబోధించె నోబాలయేమోకాని
వనితనీవేగి ద్వారకావాసుడైన । చిన్ని కృష్ణుని దేరమ్మచెలియలారా

దర్వు ఆటతాళం ॥

౮౫ అమ్మనేవేంగించలేనే నీ అడుగుల కుమడుగులొత్తేనే
కొమ్మవానిని గూర్చితేవేనీకు కొదువైన సొమ్ములిచ్చేనే
చిలుకతాళిచ్చేను కోవేనా కలికిచిలుకల కొలికిదేవే
పంజులా కమ్మలిచ్చేనే వో పద్మాయతాక్షి మ్రొక్కెనే
కంజదళ దాక్షదేస్తేను మనసురంజిల్లునేతనకురానే
అంగనామణినీవు పోవెపలికొండరంగధాముని దోడితేవే

౮౬ క- చేతురుని అతిగం భీరుని।
మతిమంతుని కార్యనీతిమంతుని ప్రియునిం
రతిరాజరూపవంతుని ।
అతివెరొనా ప్రాణనాధుఅడిగితినను మీ

౮౭ క- ఘనమ్మైన కుచములందును।
తననఖములు నిలిపి నన్ను దర్పకుకేళిం
దనపునతిసుందరాంగుని ।
అనఘుని నాప్రాణనాధు అడిగితననుమీ

దర్వు – ఆదితాళం॥

౮౮ అడిగీతి ననియనుమీ । అతని మాటడుగుదాటనను మీ । వోయమ్మా।
అడియారముతనమారుగకన్నులనలముకొన్నదను మీ । వోయమ్మా।
విడిమంపితినను మీ కర్పూరంపూ విడెముచే కొమ్మనుమీ । వోయమ్మా।
విడింటికి తాబోయి వచ్చిన వారత విని వచ్చితినను మీ । వోయమ్మా
మోముజూపుమనుమీ యిల్లివిగోమొగలిరేకులను మీ । వోయమ్మా

మొనసిన విరులా పానుపుపై ఆముది తవున్నగును మీ । వోయమ్మా
బాలరోవినవె అతడు నా పాలిదేవుడ నుమీ । వోయమ్మా
బాలమదనగోపాల రాయునెడ బాయజాలనను మీ । వోయమ్మా

౮౯ ము- భామాముఫై మూళ్ల రవికెమూడు మూళ్ల చీర యిస్తె వెళ్లుతానే ।
ఓ శమ్మా ముఫైమూళ్లరవికేమిమూడు మూళ్ల చీరేమేవోశమ్మా
చాలు తుందటె । చాలకపోతే మడత బెట్టి కట్టకుంటానేభామా ॥

౯౦ ద్వి- తగువింత మాధవికి ఆ సత్యభామ
సొగసుగాతగినన్ని సొమ్ములు దిద్ది
బంగారు చీరెయు బాగుగా గట్టి
రంగైన చనుగవకురంజిల్లు నట్టి
జలతారురవికెయుచక్కగా దొడగి
తేటగా కస్తూరి తిలకం బుదీర్చి
పాటుంచి చెక్కిళ్లపై గంధమలచి
తావిమీరిన మంచి తాంబూలమిచ్చి
చతురతమెరయ ఆ సతియెరుగకుండ
అతని కిమ్మని ముద్రికానవాలిచ్చి
అక్కరుక్మిణి క్షేమ మడిగితి ననుమి

౯౧। ము- ఓ శమ్మా వోశమ్మా వోశమ్మా యెంత మాటా డితేనే యే మన్నా వే భామా।
ఆ మందుల మారినా సవతని అక్కా అంటిగదే వోశమ్మా ।
అయ్యో యెందుకన్నా వేభామా ॥

౯౨ క- రంజన చెడి పాండవులరి ।
భంజనులై విరటుగొలువపాలై రకటా
సంజయ విధినేమందురు ।
కుంజరయూ ధంబుదోమ కుత్తక జొచ్చెను

౯౩ ము- అని అన్నట్లు గానే పాండవుల వారు ప్రచ్ఛన్నవేషాలు వేసుకుని విరట్రా
జువద్ద కి వెళ్లలేదటె వోశమ్మా ॥...
కాలమెవ్వరి కైన కడకుద్రోయగరాదు । ధర్మరాజును దెచ్చితగని చోట

కంకుబొట్ల ను జేసె కటకటాదైవంబు । యేమి చేయావచ్చుయీశ్వ రాజ్ఞ
పాటు దప్పకముందె బ్రహ్మాదుల కునైన । యీడుగాని చోటయింద్రతనయు
వేడివాని జేసిపెట్టడాదైవంబు । యేమి చేయవచ్చుయీశ్వ రాజ్ఞ
భుజబలాడ్యుడైన త్రిజంగంబులోపల । నలతబొందగానె నలినసుతుని
సూపకారుని జేసె నేరకదైవంబు । యేమి చేయవచ్చు యీశ్వరాజ్ఞ
అనువుగాని వేళ అధికులమనరాదు । కాలమొక్క రీతిగడుపవలదు
విశ్వమేలిననకులు డశ్వశిక్షకుడాయే । యేమి చేయవచ్చు యీశ్వరాజ్ఞ
బలముచాల నివేళబ్రహ్మదేవుండైన । హీనంపుపని చేయయేమియెగ్గు
పసుల గాచుకయేడు బ్రతుకుడాసహదేవురే । మీ చేయవచ్చు యీశ్వరాజ్ఞ
పూర్వ జన్మఫలముబోవదెవ్వరికైన । మా న్వరాదు దైవమాయచేత
ద్రౌపతివొకయేడు దాస్యంబుశాయదా। యేమి చేయవచ్చు యీశ్వరాజ్ఞ

౨౪ ము- ఓశమ్మా। అలాగంటి వార్నెఅలాగునచేయగా । నేను అక్కఅని అంటే
యేమి తప్పే వోశమ్మా ॥......

౨౫ ద్వి- చక్కని శ్రీ కృష్ణ సామి తో సత్య
మ్రొక్కికాగిట జేర్చి ముద్దాడెననుమి
అక్కడివింతలు అన్ని యుజూచి
తాలిమి అతని చిత్తము నొవ్వకుండ
యిన్ని వార్తలు జెప్పియిప్పడే రమ్మి
చిన్ని కృష్ణుని దెమ్మి చెలియ రోషామ్మి

౨౬ ము- ఓ శమ్మా స్వామి వారికి వుత్తరంయిస్తాను పట్టుకువెళ్లుతావటే
భామావుత్తరం మంగలవాడు పట్టుకువెళ్లుతాడే
ఓ శమ్మా జాబుయిస్తాను పట్టుకువెళ్లుతావటే
భామాజాబు చాకల వాడు పట్టుకువెళ్లుతాడే
ఓ శమ్మా శుభలేక అయితే పట్టుకువెళ్లుతావటె
శుభలేఖ పట్టుకువెళ్లితెరూపాయి అయినా దోవతులచాపుఅయిన
వస్తుంది గనక పట్టుకువెళ్లుతానే భామా ॥
ఓశమ్మా నవరత్న స్థాపితమైనటువంటి బంగారుపు
రాకుతీసుకరావోశమ్మా
భామానవరత్న స్థాపితనట్టి రేకు యెక్కడ తెచ్చేదే । దమ్మి డీ పెట్టి

రాగి రేకుతీసుకువస్తానే । వోశమ్మా చెప్పతాను వ్రాసుకోవే ॥

ఉత్తరం

౨౭ శ్రీ మస్సింధురాట్కన్యకావదనారవిందమకరంద బిందుసందోహన
సౌరభపరిభ్రమరికావతం సుండగు సరసనుతసరసిరుహాలోచ
నుండ గుశ్రీద్వారకాపురినివాసుండగు శ్రీకృష్ణస్వామి వారి పాదం
బుజాతంబులకు సత్యభామా శిరోమణి సాష్టాంగనమస్కారంబులా
చరించి । తనంతరంబామా జనకుండుబాలపాయంబున నన్ను మీ
కొసంగె సంపూర్ణ కరుణాబ్ధివైగైకొని నీయధరాంబునాకాహారం
బుగా జేసి తమగాఢాలింగనంబుదివ్య మందిరంబుగా నొనర్చిన
న్నురక్షించినాడవుంగావున । మద్వదనారవిందంబునకుమహోజి
లరత్నంబవని । నేత్రోత్సవంబునకునిశాధ్యక్షుండవని । పయోధరదు
ర్గబులకు భవ్యమే చకాభ్రంబవని । మిమ్మున నమ్మి తిని । నమ్మినతెరం
గెరుంగక । క్షీరోదకంబేర్పరుచుమరాళంబుకైవడి । రుక్మిణి యడలు శా
యగానే మమ్మునయడబాయుట భావ్యంబుగాదు । మదియ్య
వృత్తాంతంబు మున్ను మీరెరుంగనిదిలేదు । యిక్కడ మారుండు
క్రూరుండయ్యె। సరసిజాప్రముఖాస్త్రంబుదరికిల్పుచువెంపరలా
డుచున్నవాడగుటం జేసి । కీరంబు క్రూరంబయ్యె। సఖీజనంబులొన
ర్చువుపచారంబువిచారంబయ్యె । శారికామయూరకాత్కారం
బునకునాదంబుభేదంబయ్యెమలయావనిదరశమాగతవా
తంబుభూతం బయ్యె । అదియునుంగాకతమకరుణా రసంబు
నావిరహతా పంబుతశాంతి శాయకున్నయెడల ప్రాణంబు
లుండ సాద్యంబు సుమ్మి । అనిన శుభలేఖ పారాంగతంబుగానా లకించి
కటాక్షించవలయు ॥....

దర్వు ఆదితాళం ॥

౨౮ అంగనారోవెవే లివుంగారాము
కోవేసంగాతిగనుబోవెమారంగనిదోడితేవే
చిత్తజుని బాధకోర్వక । తత్తరపడివ్రాసినాను తప్పోఒప్పో
చిత్తమున కోపముంచక ।వుత్తరమిటుజూచిమారువుత్తరమంపుడీ

౯౯ ము- ఓశమ్మా స్వామి వారి వద్దిక నీవు వెళ్లితె నిన్ను మళ్లారానిస్తారోలే
దోకదే వోశమ్మా । నీవు నేను కూడా వెళ్లుదామటె ॥

దర్బు ఆటతాళం ॥
నీవే పొయ్యేవాపిలువనే నేవత్తూ నామాధవీ । నేను వచ్చేదానం
టెనీతిగాదారంగడు తానై వచ్చిన దాకా తాళలేనే కొమ్మా । నీవే పో ॥
పంతగించి అల్లావానిపంచనూజేరియున్నాడు పంతమే సంతోష
మాయేనే । యేమమ్మాకొమ్మా । నీవేపొయ్యే వాపిలువానేనేపత్తునా
కస్తూరి వీడేలేమాధవిగజనిమ్మాపండ్లే వస్తువైన సంపెంగ మొగ్గలే
వరుసభూషణా లేమాధవి । నీవే ॥....
చెలరేగి అదివాడు చదరంగ మాడగాను చూచినేనెట్లా వోర్తునే
యేమమ్మా కొమ్మా। నీవె పొయ్యేవా ॥ .....
అంగనాలుచెలరేగి మంగళా హారతులివ్వాగాను అదిజూచి
యెట్లా వోర్తునే । యేమమ్మా కొమ్మా। నీవే పొయ్యేవా ॥.....

౧౦౦ము- ఓ శమ్మా । స్వామి వారి వద్దికివెళ్లుతావుగాని మంచి
శకునంచూచుకునివెళ్లవే !
భామాశకునంయేలాగంటిదో అశకునంయేలాగంటి దోచెప్పవే
ఓ శమ్మా చెప్పతాను వినవే ॥....
ఎందోబోతివన్నియల సర్పమును గన్నబండిగన్న విప్రవరునిగన్న
చాకిమూటగన్న సర్వనర్థంబు చేటు వచ్చు కార్యహానిగానీ

౧౦౧ శ్లో॥ కన్యాగౌభేరి శంఖంచదధిఫలకుసుమంపావకందీప్యమానం
గానవ్యావిప్రయుగ్మం హయగజవృషభం పూర్ణ కుంభద్వయంచ
ఉద్భృత్యమాంసఖండంజలచరయుగళం స్నిగ్ధ మన్నంశిరం వ్యా
వేశ్యాస్త్రీమధ్య బాఃడంప్రియహితవచనంమంగళం శాశ్వతంచ

టీ ॥ కన్యా। కన్యాస్త్రీనిన్ని ।గా। గోపున్నూ।భేరీ ।భేరీనిన్ని । శంకంచ। శంఖ
శంఖనాదమున్ను।దధి। పెరుగున్ను ।ఫల । ఫలములు న్నూ। కుసు
మంపుష్పములు న్నూ।పావకందీప్యమానం। అగ్ని హోత్రునియొక్క
ప్రకాశమానమైనటువంటి తేజస్సున్ను।గానవ్యా।సంగీతమున్ను।

విప్రయుగ్మం।యిద్దరు బ్రాహ్మణులు న్నూ। హాయ।గుర్రమున్ను।
గజా। యేనుగానున్నూ। వృషభం। ఆబోతున్నూ ।పూర్ణకుంభ
ద్వయంచ । రెండు పూర్ణకలశములు న్నూ। ఉద్భృత్యమాంసఖండ
యెబడ్డటువంటి మాసంఖండమున్నూ । జలచరయుగళం ।
రెండుమచ్ఛములు న్నూ ।స్నిగ్ధ మన్నం । తెల్లని అన్నమున్నూ। శిరం వ్యానక్క
పోతున్నూ ।వేశ్యాస్త్రీ । బోగముదానినిన్ని । మద్యభాండం । కల్లుకడవాని
నున్నూ । ప్రియహితవచనం । ప్రియమైన వాక్యములు న్నూ।
యిటువంటి శకునములు కనుపించెనట్టా యెనా । మంగళం శాశ్వతంచ ।
శాశ్వతమైన శుభము అవును గదే వోశమ్మా ॥.....
అధిక రోషకషాయ తస్వాం తుడైన । నరపతికి విన్నవింపకునా
యవస్థపైత్యదోషాధికంబున వరసనైన ।జిహ్వకునుపంచదారయు చేదుగాదే

౧౦౨ ము- ఓ శమ్మా పైత్యప్రకాశత అయి జిహ్వా చాపల్యం తప్పివున్నప్పడు తియ్యని
పంచదార అయిన చేదుగానేవుండునే వోశ్మ ।......

౧౦౩ సీ॥ భటగజఘోటకప్రకటవీక్షణుడైన ।
దండయాత్రోత్సాహదర్పుడైన ।
ధూర్తులరణవీధి దునుమాడివచ్చిన ।
అరయరౌతుల విండ్ల నరుకుచున్న ।
రాయభారల గోష్టి రంజిల్ల గోరున్న।
అన్యకాంతాసక్తి నరుగుచున్న ।
భోజనమజ్జనంబులకు వేళైయున్న ।
నిజదేవతా ధ్యాన నిరతుడైన ।
వెసనుడైయున్న పరిద్రిష్టిబారుచున్న ।
సోగకన్ను సుఖనిద్ర జోకుచున్న।
క్షవరనియమ ప్రయుక్తి చేదగిలియున్న ।
ప్రభున కావేళ్ల చెప్పంగరాదుమనవీ ।

ము- ఓ శమ్మా మంచి సమయం చెప్పతాను వినవే ।......
సీ ॥ భుజియించి శత పదంబులు ద్రొక్కుచున్నను ।

।04 చెలగి తాంబూలంబు సేయుచున్న।
కమ్మపూబంతి ఆఘ్రూణించుచున్నను।
సుముఖుడై యద్దంబుజూచుచున్న।
చెతురత అడిదంబుఝళిపింపు చున్నను।
అవుసుగా పురవీథి నరుగుచున్న।
శుభలేఖ నదిపుడై చూచి నవ్వు చునున్న।
వంటి గానరుగుట వెంటనున్న
మలయశృంగారవనములో మెలగుచున్న।
ముద్దుకొమారుండు తొడలపై మురయుచున్న
శ్వశురగృహమున సుఖ గోష్ఠి జరుపు చున్న।
వేళ,చెప్పిన మన విభూవరుడు వినును।

ము- ఓ శమ్మా యీలా గంటి యోగ్యమైన సమయములో మన విచేస్తే ముఖ్యంగా
వినునే వోశమ్మా ॥.....

।05 దర్వు అదితాళం ॥
తేగదేవానీతేగదే।చిలుకాలు కోవెలలు గూడి పలుకూలాడజోచ్చె
నేమొతెగదేవా నీ తేగదే ॥,,,,,,,,,,
గుబ్బలంట బట్టిమేనగుమ్మి కౌగలించుగాని।తేగదే॥
చెలియా రొశ్రీద్వారకపురి చెన్న కృష్ణారోయూని తేగదే ॥

।06 ము - ఓ శమ్మా విన్నావటమ్మా।యిటువంటి యవ్వన కాలమందున అ
యొక్క స్వామి వారితో సార్వకాలమున్న అత్యంత అనుకూలంగా
వుండ కయీలాగునయెడ బాసి! విరహతాపంచేతయేల
గుసహింతు నే। వోశమ్మా
యీ వజ్రవైడూర్యగోమేధికపుష్యరాగాలుదాపిన టువంటి।
యీదివ్యమందిరంబులు యీనిలువు ఉద్దములు।యీ ముత్యాల
జాలర్లువున్న చందు వాలు।యీ రత్నదీపికళికలు యివి అన్ని యెవరు
చూడనే।వోశమ్మాయీలా గుననన్ను కట్టళ్లుపెట్టిన బ్రహ్మేదేమునికి
నావుసురుఅంతా యెన్నటికి తుగులుతుందే వోశమ్మ - మాశిన
చీరెగట్టు కొని మౌనము తోడనిరస్తభూషయై - వాశన కట్టు గట్టి
నిదువాలుగకస్తురి పట్టు బెట్టి యోగాశిలచీకటింటి కడు కంకటిపై
జలజాత చంద్రరే ఖాసదృశాంగియై పారలెగాఢమనోజవిషాదవేదనను

।07 శ్లో॥ తత: పరం సత్యసఖీచమందిరే।విహాయనిద్రా యువతింగణాంగణే
విచారదుస్వప్నమవాచగద్గదా।స్వరార్థ కంఠే స్వచమాకు లేక్షణీ

।08 ద్వి॥ ఓ చెలి వినవమ్మ వొయ్యనయిపుడు
అద్భుతంబుగ నొక్క కలగంటినమ్మ
అనువైన అంత:పురంబుల యందు
పూపాన్పుపై నేను పవళించి యున్న
బాలకృష్ణుడు వచ్చి పన్నీరు జల్లి
పరిమెళగంధంబుబాగుగా నలది
జిగిజిగి గుబ్బల నలది వేగంబె
బిగియ కౌగిటజేర్చిచెక్కిళ్ల గోళ్లు
చక్కని కెమ్మోవిచవిచూపెనమ్మ
అంతలో నెతెలిసి అతి మోదమునను
భాగొప్పవిభుడని పట్టబోయితిని
యెందు బాయెనోవిభుడేమిసేయుదును
మందులమారియే మమతల బడెనో
లేడా యెప్రాణే శులేమరోనేడు
దర్వు అట॥
నిలిచిన చోట నాకు నిలవాసై సాదేమందు కలగన్నా ప్పటానుండి కరగింది
నామనసు।జాలియేలాయె నమ్మచాలా నామాదిలోన యేలినా
వారీ కెవ్వారో యెన్ని జెప్పీరోకాని।.........

।09 ము - ఓశమ్మా యేమి సేతునే కలగన్నప్పటి నుంచీ గుండెదిగులు జాలి
శరీరము అంతాతొందరగా వున్నదీ।యేమి సేతునే।అయొక్క
స్వామి వారి సేవయేలా గునసంభవిస్తుందెవో శమ్మాకుడి
కన్ను అదరసాగినదేమే వోశమ్మా ॥.......
దర్వు
కుడికన్నా దారే నమ్మతాడబాడెపాదామూలు।గడగాడ వణకెమే
నుకారాణమేమోకాని।పూనిపేలూ వబోయిన ప్రాణసాభిరాదాయెను

110 ము- ఓ శమ్మా స్వామివారిని పిలువబోయిన చెలిరాదా యెగదమ్మా

దర్వు అది ॥

భామారోచెలిరానీది యేమిహేతువెవోయమ్మా

యందాకచెలిరాకలకుయెదురె చూచుదునోవోయమ్మా

యెంత హోంతాకారీమరుడుయా చాజొచ్చేనే వోయమ్మా

దిట్టనైనే తల్లీ కడుపు తిరుగా బుట్టేనే వోయమ్మా

నానోముఫలామిట్లా నడచేగాదా వెవోయమ్మా

మంగళాగిరి రాయునెడబాయాజాలా నేవోయమ్మా

111 ము- అమ్మయ్యానాయొక్క ప్రాణసఖిన । స్వామి వారువున్న

అంథఃపురములోకి పోనివ్వకపోయరోమాటలు అందెనో

అందలేదో వాన్ని యేమి మాయలు పెట్లిరోకదే వోశమ్మా ॥.......

దర్వు అట ॥

లలనా రొచెలువూని పిలవాబోయిన ప్రాణచెలియారాదా యాగదె అమ్మయ్యా

అరమారలనుప్రాణనాధూని జాడ దొరికెనోలేదో కదే అమ్మా

కాకున్ననే గన్నకలరీతిరుక్మిణీచేకూడివినడో కాదే అమ్మయ్యా

యిందరా ఢ్యునకుమామందాయానకుమాటలందెనెలేదోకాదెఅమ్మయ్యో

112ము- ఓశమ్మా నీవు మాధవి వద్దికి వెళ్లినిన్ను సత్యభామపిలుస్తుంది అనిపిలువయే

వోశమ్మా ॥.....

ఓ శమ్మా నాయింటబుట్టినా సొమ్ము దిని పెరిగియిప్పడు నాకే

శత్రువురాలు అయినదటె వోశమ్మా

113క॥ కమలములు నీట బాసిన ।

కమలాప్తుని రశ్మిచేత కమలిన భంగిన్

దమతమ నెళవులు దప్పిన।

తమ మిత్రులు శత్రులౌట తథ్యము సుమతీ

114 ము- ఓ శమ్మా దాసీవాండ్లను నమ్మరాదే

యింగితా కారచేష్టలు తెలిసి తెలసి । నుచితమనుచితంబెంచితార

తమ్యంబునెరిగి

సరసముగనైన నేర్చిన జాణగాక । రాజసతికైన దూతికారమణి యగునే

ము - ఓశమ్మా దాసీ వాండ్లు తప్పు చేస్తె దండ న చెయ్యవలసినదే వోశమ్మా

115 శ్లో॥ దాసీదండం శిరోముండం విద్వద్దండన గౌరవం

భార్యాదండం పృధక్ శయ్యామిత్రదండమభాషణం

టీ - దాసీదండం శిరోవుండం। దాసీవాండ్లు తప్పు చేస్తే క్షవరంచేయించి సాగపంపించవలసినది । విద్వద్దండనగౌరవం । విద్వాన్ । పండితుని వల్ల తప్పు వచ్చెనా । ఆ పండితుని కిదండం పెటక అగౌరవంగా చూడవలసినదే వోశమ్మా । భార్యాదండం పృధక్ శయ్యా । భార్యవల్ల తప్పు వచ్చెనా తన శయ్యకురానియ్యక పృధక్ శయ్యచెయ్యవలసి నదే వోశమ్మా । మిత్రదండమభాషణం । మిత్రస్నేహతునివల్ల తప్పు వచ్చెనా సంభాషణ వర్జితం శాయవలసినదే వోశమ్మా ॥......

116 శ్లో॥ దూతీదాసిసఖీ చైవధాత్రియాల ప్రాభవేదినీ

లింగినీ చిత్తి నీచైవ సహాయం పరిర్జయేత్

117 శ్లో॥ పూర్వయవ్వనమాముగ్ధ పద్మినీమృదుభాషిణీ

సుకుమారి సుగుణీచైవా సహాయం శుభకుర్వతు

118 ము- ఓ శమ్మా చిత్తినీ । హస్తినీ । శంఖిని । పద్మినీ । యీ నాలుగుజాతుల గుణాలు

విన్నావటెవోశమ్మా ।

119 క- విటులకువలచును చిత్తిని ।

విటు రతుల కు మెచ్చివలచు హస్తినివు।

తకట విత్తమియ్యశంఖిణి।

పటు తరవాక్కుల కువలచు పద్మినిమిగులను ।

120క- నీరజముతావిపద్మిని ।

అరయకమదముతావిహస్తిని కొప్పన ।

ఉగ్రాకారపు తావి శంఖిణి ।

శ్రీ రమణావేముతావిచిత్తిని ధాత్రినీ ।

| 21 | క- కేకి గతినడుమ శంఖిణి ।
ప్రాకటముగ హంసగతిని పద్మిని నడుచున్
ఆకరిగతినడుచు హస్తిని।
చేకొని కుక్కటము భంగి చిత్తిని నడుచునూ

| 22 నాలుగు వేళ్లది హస్తిని ।
శ్రీలలరగమూడు వెళ్లుచిత్తిని కొప్పన ।
వెలయగరెండు వేళ్లు శంఖిణి ।
వేలెడు కుచమధ్య వీధి వినుపద్మినికినీ

ము- ఓ శమ్మా కాబట్టి మాధవిని నేను వచ్చి పిలుతునటె । రావే మాధవి ।

| 23 రావే అమ్మయ్య । రావేపువ్వారుబోణి । రావేకమల నయన । రావే
చకోరాక్షి । రావే కుందరదన । రావేమందయాన । యీలాగున
యెంతపిలిచినారాదే । వోశమ్మా। దీన్ని చిన్ననాటిముద్దుపే
రునపిలుతామటె। చిరావే । చిరావే ॥

| 24 వ- అంతట దూతిక వచ్చెనట యెటువలెనూ

| 25 క- ఉన్నాడా గోపాలుడు ।
విన్నాడా నాదుమాటవేడుకవచ్చే
నన్నాడా నీతోడనుయే
మన్నాడా యేడనైన మాక్కువ తోడను
ఏమనియేమిబల్కెమరియేమని యెన్నెను నినుబంపెనో
రామనెనోపరాకిడినోరాజులయేలుకకృష్ణమూర్తినా
స్వామిముకుందుడచ్యుతుడు వారిజనాభుడు శేషశాయిని
న్నేమని యేమిబల్కెమరియేమని యేమని నిన్ను బంపెనో
యేమేమెకలహోసనునడచటికిన్ యెతెంచియెట్లాడెనో
ఆమాటల్ చెవియొగ్గితావినయెనో ఆగోపికావల్లభుం
డేమో మాటెనొ రుక్మిణీ చెలియనీవింకేటికిందాచెదో
నీమోమాటముయింకమానినీరజముఖీ నిక్కంబెరింగిపుమా

దర్వు ఆదితాళం ॥

| 26 ఏమోనెనేరంగాడేమానేనే । యేమానెరుక్మిణిభామవినుతగుణ।
ధాముడుయింటికివచ్చేననెనో । నామనవులు వీని ప్రేమామిరనా
సామిచిత్తరువుచౌకెల నుండి । యేమానేనే ॥ ....
అందారి చెలులా లోమందారధరుడును అందారిలోనన్ పరాకై
యుండెనో । బంగారుదుప్పటి చెంగులు జారగ । రంగుమీరగా
మోహనాంగుడు నీతో । యేమానెనో । రంగాడేమానెనే ॥.....
అరవిరీబంతులు మెరయగ కస్తూరిగురుతుగకాను కగొనపోయిత వో! యే॥
చూడ బోయిపెండ్లాడడని విధమున । చెడెరో నీమోముచిన్న బోయున్నాది
యేమానెనే ॥

| 27 ము- ఓ శమ్మా నిన్ను కొట్టినదెబ్బలు అన్నీ నావేలేవే । అక్కడికి నీవు వెళ్లియేమో
తథావ తుజరిగించనావు । కాబట్టి నిన్ను ఆ లాగునచేసినాడె
ఓశమ్మా యింతపుప్పాడి అయినా యివ్వలేదటే । యింత రేఖ అ
యినా యివ్వలేదటే । వోశమ్మా యింత కాడ అయినా యివ్వలేదటే ।
ఓ శమ్మా మిత్రవింద । సుదంతి । జాంబవతి । లక్ష్మణ మొదలైన యె
నమంద్రుగురు పట్టపు దేవులూ వుండగా । యిందరిని విచారించక
మర్యాదతప్పిస్వామి వారు రుక్మిణీదేవికి యిస్తే ఆరుక్మిణి యేమని
పుచ్చుకొనెను । నారదుడు రుక్మిణికే తగునని యెట్లా అనేను ।యీ
నారదునికి నేను యేమి పాపం చేస్తినో నాకా పురం యెడలు
చేసెగదే । సన్యాసులకుమాచకమ్మలకు ముళ్ళు పెట్టెవాడె ! భార్య
భర్తలకు యెడలుచేసేవాడే ॥......................

దర్వు - అట ॥

| 28 ఓ పంకజాక్షిరోవానికి నామీద కోపమేలే । నాకాపూరమెడ
శాయమౌనీకి తన కీపామేలే ।
కుసుమామిచ్చినవాడు దానికి తగు నానికొతకనేలే । యీప
సలాగా పరివెర్రిగొల్లానిమాటాకు భ్రమయనేలే ॥....
చదివేవి శాస్త్రాలు వేసేవిగాలాలు చందమాయనే । ఓమదవాతి
దాసారిగొల్లానిబుద్ధి మందమాయెనే ॥......

। ౨౨ ద్వి- వోయమ్మయెంతనేరము శిగ్గుపడక
తావులు సమకూడెతాచిత్రముగను
నామీదక్షేమమాహరికి
వనజలోచనపోయి వచ్చితివౌనె
అతడు నా పరిణాయమడిగెనోలేదొ
మదిదలంచక దాని మాయలబడెనో
హితుడేమియచటమోహితుడగుటయేమి
చెతురతలేమి నిశ్చయ చేష్టలేమి
కొతకనేటికి ఘుక్కునజెప్పవమ్మ
పొగడ శక్యముగాని పువ్వుతాగొనునో
జగడాలమౌనిని చ్చటికి రాని యక
హితగుణవసుధసుతవైదర్భిప్రేమ
వదలకయుండగ వారి జాక్షునకు
తానుయిప్పడు యియ్యతగవేమి తనకు
అది జూచిగోపాలుడను మానపడిన
యిది రుక్మిణికి తగును యిమ్మనుటేమి
వివరించియా మిత్రవిందయేమనెనె
వినిజాంబవతి యంతవింతదలంచు
జవరాలు ముద్దులక్షణ యెంత జేయు
తివిరికాళిందియేతీరున నోర్చ
కవగూడి భద్రెంత కలహంబుపెంచు
కనలిసుదంతియేగతి మచ్చరించు
కాంతకన్నుల కొప్ప గప్పెగాబోలు

। ౩౨ క - పతిప్రాణసదృశబంధుడు ।
పతిదైవం బేడు గడయుపతిసతులకున:
పతి యొక్క వేళ దప్పిన ।
గతికులకాంతలకువేరెకలదేజగతిని

। ౩ । ము- ఓ శమ్మా నారదుడు యెంత కలహంపెంచెనే

దర్వు - ఆదితాళం ॥
నారదూనిమహిమాలు విన్నారటమ్మా ॥
మమ్మారడిజెందించుటేవిహారమమ్మా॥
పేరుమూనిగాని యెంతో కృూరుడమ్మా !
యీతీరువానెందైనాజూచి నారమ్మా।
తక్కేరొవాని కి పోరె చక్కెరమ్మా ।
అమ్మక్కారోయీముచ్చాట కేమక్కరమ్మా
పొందలెడ శాయాతనకెందుకమ్మా ।
బువినందు తనసాటి వారేమందురమ్మా।

। ౩౨ ద్వి- మగువరోనారదమౌనేమి సేయు
తగునటెరుక్మిణికి తాపువ్వుగొనను
కలకాలముననేను కపటమెరుగకయు
మెలగితినైతిమేలు కీళ్లకును
తరుణిరోమురవైరి తనమనసందు
యెరుగవారుక్మిణి యెరుగదాతాను
పూను కమున్నేమి పూజ చేసితినో
నానోముఫలమిపుడునాకు దవ్వాయె
నేరకపురుషుండు నీతి యెంచకము
పారిజాతముదెచ్చి పణతి రుక్మిణికి
నాసాటి చెలులలో నగుబాటుచేసె
యీ సారసాక్షుని యెటు నమ్మవచ్చు
యెమని దూరుదు యిటువంటి విభుని
యీమాయవాడౌట యెరుగలేనైతి

। ౩౩ సీ- యువిదయెవ్వతెనోచియున్నదోయీ శమంతకరత్నమింక నౌదలధరంప
నీరైవతకశైలచారుకూటవిటం కకేళికింకెవ్వతొపాలుపడెనో
యెవ్వతె కబ్బునోయీ వసంతా రామకర్పూరకదలికాగార వసతి
యీనీలమణి సౌదజాతకంబులలోన జూడనెవ్వతెవార్థిగలిగెనొక్కొ
అకటనేబెంపబెరిగినశుకమయూర । శౌరికాబృందమెవ్వతె జేరెనొక్కా
నన్ను నాతోటి సవతులు నగక మున్నె। పంతమలరంగనిన్ను మెప్పింతుగాన

। 34 ము-

వోశమ్మా వెళ్లుదాము పదవే ॥

దర్వు - ఆదితాళం ॥

। 35 పోదాము పదరమ్మామనుముపాలతులారా । మనకుయిక్కాడ
పనియే మున్నాది యీ కృష్ణు ని తోను । పోదాము ॥ ....
శంకాలేకపొంకాముగను చెలియా లందారూ ! యంతోమక్కువ
తోమందూ బెట్టిమరులూ కొల్పిరీ । పోదాము ॥ ....
మాయాదారి సవతూలెల్లా మచ్చూ జల్లీరో ।యడబాయాకా
యున్నాడు వాడు పణతీరోనేడూ ॥ పోదాము ॥ ......
చెలియారోశ్రీద్వారకపురిచెన్నా కృష్ణూనీ ।బలిమినైనా బతిమా
లితెపలుకాకున్నాడు ॥ పోదాము ॥ శ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీ

ఆట బాగవతం సత్యభామ మూర్ఛ

। 36 ము- వోశమ్మానే కన్న కలనిక్కమాయెగదే వోశమ్మా
తన ప్రాణములికయేటికి । మును కొని కృష్ణుండురాకమోసముచేసెన్
ననవిల్తు కాక తాళను । వనజాక్షిరోసొమ్ముయెవతెవశమైపోవునో
ము - వోశమ్మా యికను ప్రాణత్యాగము శాయకమా ననే వోశమ్మా ।

। 54 శ్లో॥ ఉదారస్యతృణంవిత్తం శూరస్యమరణం తృణం
విరక్తస్యతృణంనారీ । నిస్ప్రుహస్యతృణం జగత్
టీ - ఉదారస్యతృణం విత్తం । వోశమ్మా ఉదారత్వం కలిగినటువంటి వారి
కియంతద్రవ్యమైనా తృణంతో సమానమే వోశమ్మా। శూరస్యమరణం
తృణం । శూరత్వం కలిగినటువంటి వారికి మరణం తృణంతో
సమానమే వోశమ్మా । విరక్త స్యతృణం నారీ । విరక్తి పుట్టినటువంటి
వారికి యెంత సుందరమైన స్త్రీని చూచినా । తృణంతో సమానమే
వోశమ్మా । నిస్ప్రుహస్య తృణంజగత్ । దేనియెందునా
నిస్ప్రుహపుట్టినటువంటి వారికి యీ జగత్తు అంతా
తృణంతో సమానమే వోశమ్మా । అదిగనకఘుట్టిగా తెంపు చెయ్యకమా

ననేవోశమ్మా । యీకీర్త విశేషాలు యెవరికి చెందవలెనో వారికే
చెందుతవే వోశమ్మా ! నేను తెంపుచేస్తే యీ చిలుకలు యీ హంసలు
యీ కోయిలలు యీసమస్తము యెవరి పాలైపోనో కదేవోశమ్మా ॥

దర్వు జంపె ।

। 38 ఈ దోమతెరమంచమీ హంసతల్పంబుయీ దివ్యభువనము లకెవతె జేరీనో ।
యీవీణె తాంబురలుయీ మంచి కస్తూరి యీ దినసుసవరముల కెవతె జేరీనో।
యీ మల్లె విరితోటయీతి య్య మామిళ్లు యీ మందిరములో కియెవతేజేరీనో।
నన్ను పట్టుకురమ్మనలినాక్షులారయీ చెన్న కృష్ణార్పణము చేసెదను మేను ॥
అళిచిలుకలారకోవెలలారచెలులూర । అలసత్యభామయిల్లని పించరవ్మా ।
నాపాలిటికిమీరు మీ పాలిటికినేను లేదనరెయిందు ముఖులారా । యీ పట్ల
యలమితో నానగరమే వస్తువలేదు । చెలియరోపట్టెడన్నము దాననేను

ద్వి- అహహహ వోమానినౌనెవో యమ్మ
। 39 గహనమైతోచెనేకాపురం బహహ
యెక్కుడినారదుండేమిలతాంత
యెక్కడి రుక్మిణి యెంతయుగూర్చె
మేనులెంద్దైనను మగనితో నున్న
చానలనెడశాయసాటియే యకట
యేరూపమింత గాయెంచెనా పాలి
యముని చందము న నాకెక్కడ వచ్చె
వానితోగూడని వయసు నాకేల
వానితోబెనగని వైభవంబేల
వానిబాసిన నాదువరరూపమేల
నగుబాటు బ్రతుకని నన్ను యంతబాసి
వాసిదొలగిన సాటి వారెల్ల నగరే
యిలలోన యీయాడుజన్మంబుకంటె
అడవిలో వొకతరుపు అయివున్నమేలు
కడుదవ్వులను శిలగాయున్నమేలు
పిక్కటిల్లెడునాదుబిగిగుబ్బపొగరు
వెక్కసంబాయెనోవిధి నూరడించి

యీతేటి కదుపుల యెందు వోదార్తు
హోయశోదానంద హోకృష్ణదేవ
హోయాదవామోదహోప్రాణనాథ
అలరువిల్తుని బారినలయించనేల
చెలగిబూరుగమాను చెంతపొంచున్న
చిలుక చందములా యెచెలియనాయాస
నెలతోరోఅడవి వెన్నెలాయెకలిమి
అలమేటి ఫలమాయే అతివనాబ్రతుకు
వేముల పంటాయెవెలది నాయాస
కాముని తనువు అజాగళకు చంబాయె
నాతియతోబుట్టి నాడెంతనైన
దాత కించుకయింతదయలేదు అకట
జవ్వని రోముందు జత శాయనేల
యవ్వనంబున మరియడశాయనేల
కటకటాయిటువంటి కట్టడి బ్రహ్మ
యెటువలె జయమౌను యేవుసురు మనిన

దర్వు ఆట ॥

।40 యెంత కనివేగింతునే । అమ్మయ్యా నేయెవరితో సాధింతునే యెంత ।
కనివేగింతునేయవరితో సాధింతునే । యింత ప్రొద్దుబాయె శ్రీమదనా
తుడింటికి రాడా యె । యెంత కనివేగింతునే ॥....
యెందుకేయీ గంథమూ అమ్మయ్యాయవరుజూ చీనందమూ
యిందుముఖీమోవితేనెవిందు జేసెరమ్మ నే । యెంతకనివేగింతునే ॥
దిట్టతనమూయెరుగనే । అమ్మయ్యాదినముయేడైతోచేనే ! కట్టడీ
బ్రహ్మయింతరట్టుయేల చేసెనే । యెంతకనివేగింతునే ॥....
నిన్నటి రేయునేను చెలిని ద్దుర బోవగవాని రూపునా
కన్నులజూచినట్లయిన కాంతుడురమ్మని పల్కరించగా
విన్న కురంగలోచనులుయేమని నవ్విరి యేమిసేతునే
చెన్నుగవిన్నవించియిటుశ్రీజగథీశుని దోడి తేగదే

ద్వి-
।4। యింతిరో వినవమ్మయీ రాత్రి కృష్ణు
కటకటా అతడు నాకలలో వచ్చి
కన్నీరు దుడచినా కన్నులు దెరచి
సత్యభామరొనీకు సంపెంగపువ్వు
లేదా యెనని వింత లేమయేమిటికి
చాలమందారముల్ సఖియదెచ్చినను
అనినదిగ్గునలేచి ఆపాన్పుమీద
యెక్కడ చూచిన యెందు వెదకినను
లేడాయె కృష్ణుండు లేమయీవేళ
కలగంటిగా బోలు కటకటా యనుచు
యెంత పాపపు నిద్రయెక్కడి కలలు
మరచి యున్నాను నేమమతయుచేత
మరువనియ్యగరాదు మమతల బెట్టి
మరి పోయెమన్మథ మాయగా బోలు
యీ వార్త కృష్ణునికి యింతిరోదెల్పి
చిన్ని కృష్ణుని దెమ్మిచెలియరో పొమ్మి

దర్వు - ఆట ॥

।42 యంతోవింతా ప్రపంచామెవోయమ్మా ।యేయింతినీజూచీ
జూచీనామాయరంతులెపన్నూను వోహో ।యంతోవింతా ॥
పొసగాను శిరికాయదొంతులొసగంగనేర్తువే నీవు । మసిబూసీ
నెరేడూ గాయమార్గాసేతురౌరౌరర । యంతోవింతా ॥
వున్నావిలేనీవి కొన్ని యెన్నెవిధమూలనైన । పన్నాగశాయినిద
లచీ తెపలుకాని య్యావేమెవెమో । యంతోవింతా ॥ ....
యెన్నటికిందువచ్చెదవోయెన్నడు మిమ్మున జూడగల్గునో
యెన్నడు మిమ్ముగూడి సుఖియింతునటంచునిరంతరంబుని
నెన్నుచు నున్న దానకరుణించియునేడునుయింత మాత్రమో
విన్నపమూలకించి మనయింటికిరాగదరామనోహరా

దర్వు రూపకం -

।43 ఆడాపుట్టుకవంటి అధమంపూపుట్టూకయేడే డుజన్మాలకికవలదెకొమ్మా!
వకరింటబుట్టించివకరీపాలుగజేసి

తగవెరుంగని బ్రహ్మకుదయయాలలేదే
అత్తామంచితనంబు అలవేములతియ్యదనము। కత్తీ మెత్తని తనము కలదేవో
చెలియా
భక్తిలేనిమొగడైతెపలుమారు సవతూలు తొత్తూగాజూతూరే తోడికోడండ్లు॥
తోడబుట్టినవారు తొంగి చూడకయుంటె। వాడా వాడల వారు
వగతూరోయామ్మా
యిన్ని దినంబులంసవతులిందరిలో కడుగారవంబునన్
కన్నియనన్నునావిభుడు కన్నులగప్ప కొనంగ నుండి యా
వన్నెయువాసియుందొలగివాడు ననుందలయెత్తి చూడగా
సన్నలు సొజ్జలుంబలుకచేసెను ప్రాణములెంత తీపిరో

దర్వు అట॥

।44 నీకుమ్రొక్కేతోడి తేవెనిలువనియ్యదు నేనే మిసేతు॥ సిబ్బెంపుగుబ్బా
లుబ్బారించి అబ్బరంపుమేనుపలు కరించి వెన్నెలారాయ
డానీకు పున్నామ్రొక్కప్రొద్దులుండెదనయ్యా గోపాలా రాయూ
డనీకు కోరిన కోరీక లిచ్చెదనయ్యా! నీకు మ్రొక్కె॥.....
కృష్ణుడేడమ్మ ముద్దుల కీరవాణీ। పంకజాక్షిరోగోరింకపల్కురేచ
దొణగెతో యజనేత్రునిద్రోడి తెచ్చి। ప్రాణదహనంబుసేయుము పణతియిపుడు

ము- వోశమ్మా దాని యింటికి యేల వెళ్లితినే। తనవాసివిడుచుట
।45 తరుగును వకవన్నె అన్నమాట నిజమాయెగదమ్మా। వోశమ్మా
అయితే యికముందరయేలా గుస్పహింతునమ్మా। కానున్నది కాకపో
దు కమలజుకైనం। అని చెప్పదురు వోశమ్మాయీ సృష్టికి సుజన
కర్త అయిన। బ్రహ్మదేమునికి అయిన కాగల కారణార్థం తప్పదు
గాని। అంతఃపురములోకి యెవరినీ రానివ్వక సింహద్వారంబి
గించి నాయెరుకలేనిది యెవరికి తలుపు తియ్యవద్దే వోశమ్మా
హో కృష్ణా। హో కృష్ణా। హో కృష్ణా॥......

దర్వు ఆది॥

।46 ఓ కోమలినే గోపాలుడనే వాకిలిమూసేవెమో। నలిన నాభమా
తొయ్యలిచేతను శలవు లేదు పోవయ్యా॥.....
యెనసినేను మాయింటికి రానొక అనుపుయేలనే భామా। నన్నే

మంటివి దిట్టముమాదొరసాని జేసినా దయ్యా॥.....
తరుణితోటి మరుధాటికోడినీశరణుజొచ్చి నాడనావె॥ మంచి
దివినునరు కూరిపురాధిపమగువ తోను జెప్పెదాను॥....

।47 క- గరితరోపురుషులమాటలు।
ధర నక్కర దీరునంతదాకనెకాదా।
యెరుగమపతి గుణమెన్నడు।
తరుణిరోమేలా యెనింకతలుపులు దియరే
తే- అని చెలికవాటముదీసినంత శౌరి।

।48 యెనసిపెన్నిదిగన్న దీనుని కొలంది।
కడు ప్రవాహములోతెప్పగనినరీతి।
నింతి బడుకున్న శయనంబుచంతకరిగే

।49క- వల్లభుడిది యా రుక్మిణి।
యిల్లను కొని భ్రమసిపైన మెరుగకవచ్చెన్
జెల్లయిదిగాదుదాని।
ల్లల్లదెయని దోవజూపియంపవెచెలియా

।50వ- అనినసత్యభామకు కృష్ణుండిట్లనియే

।51 సీ - కొదమ తుమ్మెదలతో నెదురించు నీవాలు।
కురులకు దండమే, కోమలాంగి
మీరిన కుల్కు మీఠారంపుచనుగవ।
లీకదోర్థం డమేకంబు కంఠి
పంచదారను నిగ్రహించునీతియ్యకె।
మ్మోవికి దండమే కోమలాంగి
నవపల్లవములతో నునుపైనీపాద।
ములకుదండంబెవోపద్మగంధి
చేకురుసింగిణిబారికి వెరచివచ్చి।
మరుగుజొచ్చితినీయభిమానముంచి

విరసములు మానినామీద కరుణబూని।
బాలననునీవుబంటుగా నేలుకోవె

తొడలపై నిన్నేలు బడిసెయురుక్మిణి।
రమణికిమ్రొక్కరా కమలనాభ
మిణుకుచెక్కులు గోటచెణకిముద్దిడు।
మిత్రవిందకు మ్రొక్కరా సుందరాంగ
బిగువుకౌగిటిలోన సొగసుగుల్కెడునీ।
సుదంతకుమ్రొక్కరా కాంతుజనక
యత్తయ్యై చనుమొనలెత్తి ముద్దాడునీ।
రాధకుమ్రొక్కరా మాధవుండ
నిరతమరుదుగములియుచుమరునికేళి।
గరిగొనిరమించు చందనగంధులెవరో
వారికొనరించవయ్య నీవందనములు ।
పూనియడ బాయకుందురు గాని కృష్ణా

।52 ఉ- నిన్ననినమ్మి వచ్చితిని నేర్చియునేరకయున్నయీ వగన్
గన్నడ జేసినన్ను అలకాయజుబారికి ద్రోయనేలనే
నెన్నడు నిన్నుదప్పనొకయింతిని కన్నుల జూడవేడుకన్
జన్నుల తోడుకన్ను గవసాక్షిగ పాదములా ననమ్మవే

।53 క- నీనేర్పులు నీ మహిమలు।
నీ నయగారవము వగలు నేనెరుగుదులే
ప్రాణేశనీకు నేపగ।
దానను నా తెరువురాకు తత్తలగదరా

దర్వు త్రిపుట ॥
।54 ముద్దుచెలినే నీకు ప్రియపడిమ్రొక్కినందుకు వామపాదము।
కొద్దితన్నిన తన్ను నా కొక కోటి సేయూ॥ తన్నినందుకుయొగ్గులేదు।
కృతార్తుడను నేనైతి తలపై। నున్నమకుటము సోకి
మృదుపదమొత్తినటవే అనుచుతమిపెనగొనగ సదయుండగు

పాదములొత్త బోయిన వనితకసిరటువేసి పతికిట్లనియెనంతా ॥.........

సీసమాలిక ....
।55 ఏ నెంతభంగపోయిన నీదు కలినంపుమననేల కరుగదే మధురవాణి
మనసేలకరుగదో మానకతొడమీద। నిడుకొన్న తొయ్యవి నడుగవోయి
తనువునీదనుచు నమ్మినవానిపై నింతచలము నీకెందుకేచంద్రవదన
చలమేమెునీప్రాణసఖియమై నిత్యమువడిగల యాలేనునడుగ వోయి
మృదుపదంబులకుమ్రొక్కిన నీకు నామీద నెనరేల పుట్టదే నీలవేణి
నెనరేల పుట్టదోముని యొసంగినపువ్వులముడుచుకొన్న లతాంగి నడుగవోయి
పాటు నీరే కమౌపగిది నుండటకింత పగలేల వచ్చెనే పద్మగంధి
పగలేల వచ్చెనో తగనీకు హితవుగా నుడువనేర్చినయింతి నడుగవోయి

తే- తనువునీ సొమ్మునా వయోధనము నీది।
।56 పడతియిక నీవు జెప్పిన బుద్ధిమంతుల
కలవియై యుందు నీ వెంటు కొలది మరుని।
సాయకంబుల కర్పణ శాయబోకే

తే- పిల్ల కనుమూసిపాల్ ద్రాగుటెల్ల వారి।
।57 కెరకలేదోయియిప్పడు యీడనాతో
నంగవలె వచ్చి వగలు పన్నంగనేమి।
చూడబయలాయె కృష్ణ నీజాడలెల్ల

దర్వు ఆది ॥
।58 బాపూరేపాపములిట్లు బలుకాకెవో సత్యా।
నాపలుకూలూనికింపొటపోపోవోయీ శ్రీకృష్ణా
యేలవీడానాడెదవేమెతాఆలేనెసత్యా
నీజాలామూలు నేనెరుగుదును చాలూ పోరాకృష్ణా ॥
చిక్కులూ బెట్టాకెనీకు మ్రొక్కేనేవో సత్యా।
నీతక్కూలూ రాధాకుజూపుతల వోయి శ్రీకృష్ణా
నెమ్మదిలోని న్నేనెరనమ్మినానె సత్యా।
నీనమ్మికాలిక చాలూ పొరనరుకూరి శ్రీ కృష్ణా

సన్నుతాంగిరొమంచిది నన్నువంటి ।
సుగుణవారాసినీలాగున గడు పరచి
పలికితివిగాని యిందుకు పరుల నెవరి ।
సాక్షిదెచ్చేవుతెలుపవేసత్యభామ

సీ- సాటివాతెరమీద కాటులేర్పడియుంటె
౧౫౯ వెరేయింకొక సాక్షిగోరవలెన
దక్కి చెక్కుల గోటనొక్కులేర్పడియుంటె
మించినీవింత వాదించవలెన
యురముపై హారపుగురుతు లేర్పడి యుంట
సత్యానికింతకేల్ జూచవలెన
పసవంటి చలువదుప్పటి తేటపరచంగ
తెలుపు తార్కాణలుగులు కవలెన

తే - తెలుగన్నుల నిద్దురదేలు చూపు ।
౧౬౦ కందు నెమ్మేను వేకువచందమామ
కొలదివెలవెల నగుమొగమలయు తీరు ।
చూడబయలా యెకృష్ణ నీజాడలెల్ల

దర్వు ఆది ॥
కొంకాక అమృతాకలశాము కొరకు కోటానకోటీ దానవుల ।
బొంకించివచ్చి నామాయ బొదేవీగా వో ॥.....
తాలవైచోద్యమనదుర్యోధను మీరీ పాండావపక్షాపాతాము
జేసినా కలినా పాకేవీగావా ॥........
నారదూనినీళ్లాముంచినారీరూపూసేయుమాయా ధారివై
ననరు కూరి శ్రీశౌరీవీగావా ॥....

ఉ- నేరకనెన్నినేర్చినను నీవిటులింతపరాకు సేయకే
౧౬౧ వారిజనేత్రి నీ కృపకు పాత్రుడనైతిని పాలముంచిన
న్నీరున ముంచినన్ క్షణము నిన్నెడబాసిధరింపజాలగా
తీరదు నీదు పుణ్యమిక తియ్యని మాటలనాదరించవే

తే- కల్లమాటలకెల్ల నీయిల్లుగాదే ।
162 గోకులా ధీశయీా ప్రొద్దుక్రొత్తలటర
తెలసినుడువగనేర్చినది ట్టవీవు ।
వారలేకుండ తగ జెప్పనేరవటరా

దర్వు అట ॥
౧౬౩ కరమొప్పానేనేమి కర్మామెరుగనావిపణతీనీవడిగీ నబా సజేసేనే ।
తడయా కమన్మదాస్త్రములు దూసేనే ॥........
బడిబడినీవింతప్పట నుండి జేసేటి బాసాలెరుంగకనున్నాన ।
బాలగోపాల చాలు చాలు పోపోరా ॥....
అమరీతెమగవారల మరసిగబట్టేద । రమరకుంటె చరణములు
బట్టెదరు । తమ కమునను దివ్వెగొట్టెదరు ॥......
లలనా నీకంటె నన్యులజెందలేదా । నివెలదేనీజడతోడవెట్లు
బడనే । నెలతరోనీనేత్రముల తోడనే ।.....
యిలనరులకూరిపురీ శనిన్నిటబాసలెవరిడిగీరో తెల్పనీలీతిగా టవరావు రానే
జూడగనీతిగా
యిందు బింబాస్యనాకు నీ పొందు బాసి । యెందు బోలేను పొమ్మన నేల నీదు
పాదముల చంతనిల్పిన పాన్పు మీద । వారకా సుంతచోటి చ్చివరగనియవే
నాధునెడబాసితిరిగేటి రాధవలెను । నీవు దయనేలు రుక్మిణీ దేవివలెను
యెనసిచక్కని దానను గనుక నాకు । దృష్టి దాకీనిపోరదైతేయ మదనా

దర్వు జంపె
౧౬౪ వలసిచక్కని దానవని మ్రొక్కగనె గదా తలయడమపాదమున దొలగదోచినది
త్రిభువనంబుల యందు దీటులేదని గదా ప్రభుడవనుచునునీకు
భంగపోయినదీ
యెంత నెరనమ్మియాసించి యున్నాడొ యింతరోనామనసు యెరుగ వైతివిగా
జీనలినాక్షయింత దయయున్నది గన్కనెమందుయాననిన
న్మానక పిలువవచ్చి నను మార్కొని చెంపలు గొట్టి పంపడం
నౌను నిజంబె నీపలుకులా రయనీవొనరించుమేలునా
ప్రాణములున్న నాళ్లు మరుపొనటరావినరామనోహరా

దర్వు ఆట ॥

165 ముద్దు ముద్ద పందేమే । యీ మాటకు ముద్దుముద్దు పందెమే
యీ మందాగమనానుయేమైన గానినేననియుంటే నా తప్పకొకముద్దు ।
యేమాని నీలేకపోయన నీవు నా కొక ముద్దు
బెట్టుయిందుకు తప్పపనిలేదు । ముద్దు ముద్దు ।.....
కలలేని పాపాలు కల్పించియీలాగు । యిలచేడెరో నన్నే న్నేవుగా
పిలువవచ్చుమనచెలి వచ్చిమాయామాటనెల తారొకద్దంటే
నీకైనానాకైనా । ముద్దు ముద్దు పందె ॥.......
నేడు మానరుకూరినిలయూడనైతేను । చేడెవొకముద్దూ కుపది
ముద్దులిచ్చేను । చూడావెనకముందు చూచేనా యేమైన । నోడు
గెల్పులు తామోడకుయోడకు ॥ ముద్దు ॥............

తే- తోయజాతాక్షయిపుడు నీతోను యీడ । పందెములు ఆడ వచ్చినపణతియెవరు
166 లేదు యిది గాదు పదిగాదు లెక్కలేని । ముద్దులును నీవు
ప్రియమున్నముదితకిర
తే- నారదుడు వచ్చి నిన్ననుపారిజాత । పుష్పమిచ్చినమాటయీ పాలతికెవరో

167 చెప్పియుందురు లెకున్న చెలియయింత । చలము సాధించునానాతో
చెలిగియిట్లు
నందనందన వినుమనపాందునేడు । నారదబ్రహ్మ యనుజుడుదారి వచ్చి
పోరులెనట్టియడచాల పోరుబెట్టి । సురసుమంబున యడబావు టెరుగవటరా

ద్వి- భళిభళియో సత్యభామశాబాసె
168 మలయజగంధి యీ మా.తాన కటవె
యలగియీ లీతిపువ్వుల విలుకాని
ములుకులు కోపించి మోడిజేసెదవు
మును రుక్మిణికి వక్క పుష్ప మిచ్చితిని
కనకాంగియిది దొడ్డ గణ్యంబుగాదు
పనిబూనియింద్రుని పట్టణంబేగి
ఘన పారిజాత వృక్షము గొంచు వచ్చి

వనితనీశృంగారవనములో వృద్ధి
ననువగు కపురంపుటరుటు లనడుమ
పెరటి చెట్టుగనాటిపెంపొనరింతు
నరమరలుంచకే యతి వరోయికను

తే- వలపుగలయింతు లిండ్లలో నలసివచ్చి । యెనసినాయింటశ్రమ
దీర్చుకొనగనిపుడు
169 వచ్చితి వి యింతనీకిదివాదమటర । యచటనీరాకజూచెదరబ్జ ముఖులు
క- అని ప్రియముబలికి సత్యకు !

170 ననఘుడు తాగరుడు వాహనా రూడుండై
ఘనపారిజాతవృక్షము ।
పనిగొని తేబోయె నింద్రపట్టణమునకున్

దర్వు – ఆట ॥
171 వేణునాదా గోవింద కృష్ణ । వేణునాదప్రియాగోవిందా ।
పతితపావన గోవింద కృష్ణ । వేణు।
దీనదయాళోగోవింద కృష్ణ । వేణు।
హరేమురారే గోవింద కృష్ణ । వేణు।

శ్రీ

ఆట భాగవతము సత్యభామవేషకథ - మన్మథదూషణ

ము- పోశమ్మా । పోశమ్మా పోశమ్మా । యెవరెయెవరె యెవరె । అ
172 దుగోరధమొచ్చెనే ! ఆగుఱ్ఱాలు । ఆఫంజు । ఆకత్తులు । ఆకఠార్లు
పోశమ్మా వారంతా యెవరే ॥........

దర్వు ఆట ॥
173 యేమిసేతూ । నేనేమిసేతు । యేమిసేతుచెలులారయేమిసేతు
సఖులార । వామలోచనమరుడు నాపై వచ్చే వచ్చె చూడుచూడు

యేమిసేతు । నేనేమి సేతు । ....
వారిజాక్షుడెంతజేసెనే । రానుపోను భారము నీకుమ్రోసేనే ।
సారముగపూలములు కులను । వేసారకను నాపైనివెయ్యను వారి
తంబుగ శరములేచుచు అడుగో తావచ్చె వచ్చే । యేమి। నేనేమిసేతు ॥
మచ్చకంలీతాళలేగదే । గోపాలరాయుని యిచ్చటీకి దోడితే గదే ।
యెచ్చటికినేనే గుచున్నను అచ్చటికి తావెంటనువెచ్చ వెచ్చని
పువ్వములు కులువేయుచూతా వచ్చెవచ్చె । యేమి నేనేమిసే ।
మందయానవానిజూపావే । వేడుక గోవిందు నీనన్నూ గూర్చావే
చందమామనుగూడి వెన్నెల చిందులాడుచుగండు తుమ్మెదదుం
దుభులుమ్రోయంగ మన్మధుడిందు నాపై వచ్చె వచ్చె । యేమి ॥ నేనేమి సేతు॥

ద్వి- యింతిరోమన్మధుండిది సందుజేసి
174 సంతోషమునమానసమందుదింత
ముస్తాజుగాగోరిమోపమునవీణె
కస్తూరితలకముగా దిద్దిగోవ
జువ్వాజిబూసివాసనలుప్పతిల్ల
పువ్వుల దండ లింపుగధరియించి
బారిమజారీ పాగాపతాన్
తీరుగాజుట్టిజాతి సరిఫేషు చక్కగాదిద్దికట్టి
కడుమాణికముల రాకట్టు తురాయి
కుడిచెంపదగీలించి కొనచెవి బావిలీల్
జోకవిరుల్ బలుల్ జోకట్టి కట్టి
రాజరత్నపుటుంగరములుంచి కెపం
బాజుబందులుగట్టి పచ్చని సన్న
జాజు లంగీలొకజతమేనబూని
నిడుదబన్నఘుతానే శాత మాందొడగి
హోషుకలా బతుబనాతు పాయిపోసులు దొడగి
చిలుకతేజీలబూన్చి నరధమునెక్కి
జిలుగుగొజ్జగితేటి చికిలి గావించి
చెరుకువిల్తుని బూని చిగురుగేదంగి
చురుకునేజాచాత సొబగు- దీపింప

ననజోడుదొడగిసన్నపుపువ్వుతీగె
నునుకాశబిగియించితగపుసైరించి
పండువెన్నెల మంచి పైజిల్కి పూల
బండ్లపై రరాబావెంటరాగ
వుదుటుతుమ్మెదగుంపులు దరియిరువంక
ముదమంది ఝుంకారములు తన్నుగొలువ
మదనుండుడాసెముమ్మరవెంట దాటి
నదెడాసివచ్చె నమ్మమ్మ వోశమ్మా
గంధగజస్కంధంబున । బంధురముగభేరిమ్రేసిపటునాదింపన్
దంధంధణదంధధణ । దంధంధణ నాదమొసగెధరణివణంకను

దర్వు అట ॥
175 వచ్చెనది గోమరుడూ వచ్చెనదిగో . వచ్చెనది గోచెచ్చెరమ్మునపచ్చవి
ల్తుడు మచ్చరంబున విచ్చు కత్తి తళుక్కుమనగాయిచ్చటికివేవేగ
నిప్పడు । వచ్చెనదిగో మరుడూ వచ్చెనదిగో .. ..
శౌరికలు నౌబతువెయ్యాగా । కేకినిశ్చయముచేరీ నాకీబులయికు
య్యాగా ।గండు తుమ్మెదలుచేరి సంగీతమూ బాడాగా । కోదమ
తేటులు సరదారులైవెలగో లునడువాగా । ఆసరసకుముందారు
పగిదినిమదమ రాళము సారెకునుకావాతుచెప్పగపావరము
ఆకాశమునవిస్తారముగఢింకీలు సేయుచు । వచ్చెనిదిగో । ....
బారుకోవెలమూకగూయగా, । ముందటాకమం.డో.లు చల్లఘూలీ
వీవగా । దాపలా సుబేదారువసంతు డు హెచ్చుగా । వెలపలజమా
దారుడు చంద్రుడు చల్లగా । వెన్కపీలీని చేరిచిల్కలరధముపై గురిమీ
రగావిల్లందుకొని తాకోరిశరములు వేశే అవల్దారుడైమన్మధుం
డిపుడు । వచ్చెనదిగో । మరుడు ॥ .....
తమ్మిమిద్దెఢమామిమ్రోయగా । కమ్మనీఘూలీ । లెమ్మనీ అపయిని
నిలచెగా తియ్యనీ విల్లుల టమ్ములూ వింటసంధించేగా ।
ఖెవ్వనా నార్చిహుమ్మనీ బాణములేశే। అమ్మరోనేనేమి సేతురమ్మనేద్వార కాపురి
రాజగోపాలు నిచ్చటికి । వచ్చెనిదిగోమరుడూ వచ్చెనిదిగో

సీ- చెరుకుసింగిణి తమ్మికురుకుటమ్ములుదాల్చి । యిగురుటాకుకటాది బగలు చెక్కి
176 మేలుగాచామంతిడాలుముంజే నిల్పి । కణగిగేదగిపతాకత్తిదొడ్డ

అరుదైన మల్లెపూటంగిపాగాజుట్టి । అలమాచిపువ్వుతు ధరించి
అగిశపు కల్లెంబుజిగిరాలబల్లెంబు । రాజిల్కగుర్రంబురౌతు కరణి
మించిధాటించినమధటాయించిమించి । పంచబాణంబులొగి నాక్రమించె
నహహ
వనితనీపైన ద్వారకావాసుడైన । చిన్ని కృష్ణునిదేరమ్మచెలియలార

సీ- అదెహుటాహుటినొక్కకొదమతుమ్మెదవచ్చి । సురభిపువ్వువనంబు జూచిపాయె
। 77 అదెబారుదీర్చిలే బ్రాయంపుకోవెలల్। దట్టంపులేదోటదొట్టుపాయె
అదెమిన్నుదిగివచ్చి మదమరాళంబులు కమలకాసారంబుగాంచిపాయె
అదెపంపులిడివచ్చిబొదల కీరంబులు ।తియ్యమామిడితోపు తిరిగిపాయె –
మదనుడెచ్చోటనుండెనో కదలివచ్చె। కాముడేయంబుదొడగెనో కమ్మవిల్తు
కాంతుడేమాయపన్నెనోకాంతలా । వింతలైతోచేనేనేడు యింతులార

। 78 ము- వోశమ్మా యీ మన్మధుడుహెచ్చుపెరిగివస్తున్నాడువాణ్ణి
వేడుకుందామటేవోశమ్మా

సీ- కనిబొమల్ విల్లునూగారునారిగజేసి।
। 79 లంచ మిచ్చెదనీకు పంచబాణ
రాజితోన్నతభక్తిపూజించి పున్నమా ।
వ్రతముజేసెద నీకు వారిజారి
పాలుచక్కెర వెన్నపంచదారఫలాలు
కానుకిచ్చెదనీకు కలికి చిలుక
కస్తూరి కుంకుమగంధగంధిలు కముల్
చూరలిచ్చెదనీకు వోరిపవన
విభుని బాయుటెరిగివిరహియౌనాపైని ।
ఢాకకాకఘూకవీకజూప
దకటమదన చంద్రశుక సమీరములార ।
మీకు మీకు మీకు మీకు శరణు –

ము- వోశమ్మా నా యొక్క లాంచనాలుచూచి తనకు
। 80 శత్రువడైనటువంటిసాంబశిముడనుకున్నాడే మొతెలియమటే వోశమ్మా

శ్లో॥ జటానేయంవేణీకృతకచకలా పోనగరళం
। 8 । గళేకస్తూరియ్యంశిరసిశెశిరేఖానుకుసుమం
యియ్యంభూతిర్నాంగెప్రియవిరహిజన్మాధవళిమా
పురారాతిః క్రోధాత్ కుసుమశరికింమాంప్రహరసి

టీకా- హేకుసుమాశరా । వోయిమన్మధుడా । పురారాతిఃక్రోధాత్
శివుని యందునవున్నకోపంవల్లను । మాం । నాయొక్క లాంచ
నాలుచూచిశివునిలాంచనాలే అనుకొని । కింప్రహరసి । యెందు
కుబాధపెడతావు రావోరిమదనా । జటానేయం వేణీ ! యియ్యం
వేణి । యీయొక్క జడ । శివుని యొక్క జటాజూటమనుకున్నావే
మోకాదు । కృతా । చెయ్యబడ్డటువంటి కొప్పయొక్క ఫించమురా
వోరిమదనా । గళేకస్తూరీయం । గళెనగరలంగళె। గళము యందు
నకాల కూటమనుకున్నావేమో । కాదు । కస్తూరిలేపనమురా
వోరిమదనా । శిరశిశెశిరేఖానుకుసుమం । శిరసి। శిరస్సునను।
శెశిరేకా । చంద్రరేఖా అనుకున్నావేమో । కాదు । కుసుమంపుష్పం
ధరించినానురావోరిమదనా । యియ్యంభూతి ర్నాంగె! విభూతి
ధరించినానుకున్నావేమో । కాదు । ప్రియప్రియునియందున ।
విరహో । విరహంచా తపుట్టినటువంటి । ధవళిమాధావళ్యమురా।
వోరిమదనా ।

దర్వు – ఆట ।

। 82 దయమాలినన్నే చనదనా । ఫాలనయనూడగా నూరామదనా ।
దీనజయమ్మైతే గాదు యేమ్మైనా నీకు శత్యాడగా నునేజెల్ల
పాపజాతి । దయమాలినన్నేచనదనా ॥,,,,,,,,,
గళమూనపూతకస్తూరీ । దానికందూ గాదుర దోసకారీ । అ
లవాడు శెశిపువ్వుభాతి । వోరి అలచందురుడుగాడు రాపాపజాతి । దయవు
కన్నుగాదురయీరేయు । దిద్దుకున్నతిలుకమురా ద్రోహి । సన్నగొజ్జం
గిమల్లేలింతెకాని।చలువతరంగాముగాదు । నమ్మజెల్ల ॥ దయ॥
అరువయ్యారమింతేగాని।నాగహారాముగా దుయీమేను
చారలా దేమంటే దేమి। పులిచర్మాముగా దుచితపువల్వగాని
దయమాలినన్నే చనదనా॥.....

కటీపిటీ విటీ శరంబుకాకమాటాడగా।
తటాలునంమితారికాడు దంతవింతదుంతుటీ
తుటీతుటీ తుటీ శరంభుతూలిపారనేసెన।
క్కటాకటాకటారికాడుకాముడెంత శూరుడే
పతానిరౌతు లీవినమితారమ్మైన క్రొన్నెలన్
కటారగానమార్చనం కటాయుధంబుగార్చనన్
కటాకటా కలీలు శాయనోరితావుజేసివచ్చితే
యిటోఅటో యటో కదమ్మమారుడు
అళుల్ ఝుముల్ ఝుముల్ల్లటంచు అర్భటించగాచనన్
తళతళతళారటంచుదండి వన్నెదేరగా
చళాచళాచలాలటంచు చప్పడింపువేగితో
భళాభళాభళాదివచ్చెనంత పాపజాతి మారుడో
బిరాల్ బిరాల్ అరోలుననపికంబులంపెనింపుగా
మరీమరీశుకంబు లెంతో మట్టుమీరివచ్చెవహ
వ్వరీయటం చుమేలుగంధవాహుగూడి యెప్పడా
కిరాతకున్వలె నమరుండు కీరమెక్కి వచ్చెనే
సరోజకుందచూతసూనసాయ కమ్ములిమ్ముగా
కరంబులందుదాల్చివాడుఘట్టిగానునేడునా
యురమ్మునందువేయదల్చి యుక్తమూగయిప్పడా
కీరాతకున్వలెనమరుండు కీరమెక్కివచ్చెనే
విరీకటార్కరంబునందువింతగా ను బూనియా
సరోజవైరితోటి గూడి సాటివారి నందరిన్
పరాకుమాని యుండమంచు బాగుగా నుబల్కి యా
కిరాతకున్వలెనమరుండుకీరమెక్కి వచ్చెనే
జరీరుమ్మాల్శిరంబునందు చక్కగా నుజట్టిమేల్
తురాయిబూనురంబునందు తోరమొప్పగాన్
సరాల్ధరించి తాశరీరమందు తాఘుకోకదాల్చియా
కిరాతకన్ వలెనమరుండుకీరమెక్కి వచ్చెనే
నిరూఢిగాను కృష్ణునిందు నీవు దోడితేవెమేల్
గరీబువంటి వాడు నేడు కమ్మవిల్లు యెక్కిడన
ఝరాల్ ఝరాల్ విరమ్ము లిందుచక్కగా నువేసునా

కిరాతకున్ వలె నమంరుండు కీరమెక్కి వచ్చెనే
త్సరాల్ త్సరాల్ శరంబుదూశి, చౌకళించివేసినన్
దురాత్ముడైన మారుడిట్లు దోసమెంచ కిప్పడే
మరిన్ మరిన్ కరంబుబూని మాటుజేసివెయ్యగా
కిరాతకున్ వలె నమరుండు కీరమెక్కివచ్చెనే
గభెల్ గభెల్ శరంబు లిప్పడా ర్భటించి వెయ్యగా
గుభేల్ గుభేల్ యటంచు అళులు గుంపుగూడిరాగ
యీభయంబుదోచెయేమనందుపై కొనంగయిప్పడే
సభంబులోణగెయేమి సేతునన్ను యేచెమారుడు

।83 సీ- మొగలి పువ్వుతుపాకి మొనసిరాధరియించి।
బొడ్డు మల్లెలు మంచిగుండెజేసి
పచ్చి కస్తూరి మందుబాగుగా సవరించి।
కలవుపుప్పొడి రంజకంబొనర్చి
మెరుగొప్ప కురువేరు అరయజానకి తాడు।
నరయగన్నేరు మొగ్గ నిప్ప జేసి –
తమ్మి పూసలా కతాటించి ధట్టించి।
అరయరొమ్ముకు దీసి యెదుటమీరి
అలరపాదరిండ్ల మాటు నడాకిగిడాగి।
సుదతి కుచములు చక్కగా సుటిజూచి
నెరయధమిల్ ధమిల్లను చుగుండురాగ।
అహహ నెబ్బంగి బ్రతుకుదునమ్మ చెలియా
రంగుమెరుంగుగేదగిఫిరంగి నిపుప్పొడి మందు నిల్పిసా
రంగము గుండు బూనివలరాయుడుతా చిగురాకు నొత్తిచే
రంగునగాల్చెనంతటతరాలున దాకిన గోటమీటినన్
అంగనగబ్బి గుబ్బలువకావకలై చెలి తల్లడిల్లుగనూ

ము- వోశమ్మా యెంతవేడుకున్నా యీమన్మధుడు చెరుకువింటనుతు
।83 మ్మెదల నారి యెక్కు బెట్టి వాడి గల కరుకుటమ్ములు వింట సంధించి
అనేక శరపరంపరలుగా పుష్పబాణ వర్షం నా మీద ప్రయోగం
చేస్తె నా యెక్కు శరీరం యేలాగున వోరుస్తుందెవోశమ్మా।

వీడుయంతనిర్ధయుడే। వీడికి వా వివర్తనలేదటే। వీడు ఆడవాం
డ్ల తోడ బుట్టలేదటే। కనక యిఖవీణ్ణ తిట్టకమాననే వోశమ్మా॥

ద్వి- పాపపు మన్మధాపగవారిగూడి

184 రాపేల చేసేపు రాజిల్కనెక్కి
కోపించి నామీదకుసుమబాణములు
యేపుననేసేపు యేమందురోరి
యన్న నీ టెక్కంబు యేటి లో మునుగ
అన్య కారివిరోరి అంగజ నీవు
మచ్చరింపకు యింత మగువలలోన
పచ్చని నీవిల్లు పటలంబుగాను
తలపోసి చూచిన తనయుడవు నీవు
యిలలోన తల్లుల నేచినవాని
బలుదుష్ట కర్ముడని పరమేశ్వరుండు
చలమున భస్మంబుశాయడ నిన్ను
తల్లి సమస్త భాగ్యనిధి తండ్రిదయా పరమూర్తి నీ చెలుల్
చల్లని వారునీవుకడుచక్కని వాడవు పొంగమైననీ
విల్లు సమాధురీ బరిఢవిల్లు మృదుత్వము నీదువర్తనం
బెల్లనయోవదూవధకు నేటికి రోయవుమీనకేతనా
దర్వు ఆది॥
రతిపతీహోరతి పతీ। నిన్ను తతియెట్లు బుట్టించెతరుణూలనేచాను రతిపతి॥
తల్లిలోకమాత తండ్రి కేశవూడు యిల్లాలు పరమాపతివ్రతా।
చెల్లబోమావంటి చెలులనే చెదావువిల్లు తునియలై విపుపాలు గాను రతిపతి॥
తచ్చానలకు పతి తక్కిరాకయున్న నిశ్చలముగనే చనీతానా। మచ్చో
రమేటికి మనసీజనా పైని హెచ్చై ననీధ్వజమేటి పాలుగాను రతిపతి॥
అరుదూగనావిభుడలగిరాక యున్న విరిశరములనే లవే సేవురా।
మరుడానుకొంటి నీమర్మాముదెలియాక అరయగా నీవయసగ్ని పాలుగాను।
రతిపతి॥

సీ- బలు పచ్చి బోయయ్యై పగలు సాధించెనీ।
185 మీనకేతను కేమి మిడిసి పాటె
గబ్బిచనుగవలపై ఘనసాయకములచే।

గుమ్మవానికి యేమి రిమ్మబుట్టే
మర్మస్థలమునాటమరితూపులేసెనే।
తన యింటి పై కీడు దలచెద్రోహి
పతుల బాసినట్టి భామలనేసినీ।
ఆడతోబుట్టవలే దటవెవీడు
తలిరు బోణుల వుసురింతతా కదాయె।
విభుడురాడని తెలసినావెంటనంటె
వన్నె మీ రంగద్వార కావాసుడైన।
చిన్ని కృష్ణుని దేరమ్మ చెలియలారా

సీ- ప్రాణేశుకౌగిట బాయకుండెడు నాడు।
186 దుష్టనీవిలుయాలతుని తునియాలాయె
మగడునాపైచాలమమతనేలెడు నాడు।
నీశరంబులు యాలనీళగలసే
కవగూడిపతినేను కడుసుఖించినవాడు।
చిన్న నీబాకెట్టు చెట్టు బట్టె
వేడుకరతికేళి విభుడు గూడెడు నాడు।
అవురు నీబలమేల అడవిగలసె
వోరి పాపాత్మ నేనొంటి నుండు వేళ్ల।
యాచవద్దన గతుపూలేయ బూనె
వనితనీవేగి ద్వారాకావాసుడైన।
చిన్ని కృష్ణుని దేరమ్మ చెలియలార
నీబాణంబులు రాలనీధనువుఖండీభూతమై పోనునీ
జాబిల్లింఫణి వెంట నంటి నీబలములా శావీధి పాలై చనన్
నీ బంటుతనంబు స్త్రీ లయెడనాని న్నెవ్వరుంనవ్వరా
మాబాలా మణియూ చనీకుదగునామర్యాద గాదాత్మజా

సీ- మన్మాధాని రూపుమంటి పాలైపోను।
187 నీ విల్లు తునియలై నేల బడును
నీయంబు నోర్వాడి నిండు ధూళైపోను।
నీధ్వజంబులు బోయి నీళ్ల బడను

నీవయసు నీ బలము నీ కండ కావరము।
నీలకంఠుడు వాడు నీరుచేసె
నీ బలంబులు గూడి నేడు అడవిలో బోయి।
చెట్టు చెట్టు నవకడు చెదరి పోను
శాయదగదురనన్నింత శాయదగదు ।
దోషకారి విరోరోరిద్రోహి కాన
విరులబాణాలచేతనేవేగు చుంటి ।
నన్ను యేచేదినీకింత న్యాయమటరా

దర్వు – అట ॥

।౮౮ విరులబాణమూల మన్మధాయింతవిరహూలనే తూరమన్మధా।
అరయంగనీవయ సగ్నిపాలుగాను అతి వెలనేతూ రమన్మధా । విరుల ।
తరిమివెయ్యకూరమన్మధా నీకు హరుని పాదమూనమన్మధా ।
సరగూన నామీదగురి చేసివేసేవు సాయకములుగూల మన్మధా। విరుల॥
చానలానేసేవు మన్మధాయింత చలమేలరా పోరిమన్మధా । కాని వాడ
వానియన్నంగలోకులు ఘనమానీకేది మన్మధా ॥ విరుల ॥ ....
పాతాకుడవునీవు మన్మధా నీతోపలికీతేదోషాముమన్మదా ।
నీతి దప్పియింతులచానే చీతె నిన్నెమందుర మన్మధా.

ఆట భాగవతం సత్యభామవేషకథ - చంద్రదూషణ

ము- పోశమ్మా యీా మన్మధబాణములకితాళలేక బాధపడుతూ వుండగా
।౮౯ యీా తూర్పుదిశను వారెవరె పోశమ్మా। ఆమంటలేమె ఆపాగేమే
ఆ వెండిచుట్ల యీా టెలేమె ! పోశమ్మా ॥.......

సీ – ఉదయాద్రికరిమీద ఉరువంజిసాడోలు।
।౯౦ వెడలింటి పాదుషావెల్ల గొడుగు
తమిచకోరముపాల్ ద్రాగువజ్రపు గిన్నె ।
మిసిమీదిరుల్లు పన్నీటి కుప్పె
గగనముంపందిరి గట్టు మల్లె ల గుత్తి ।
విష్ణు పదంబు పెన్ర్వేలినఖము

తమిగంటిగమిబువ్వదినువెండి పళ్లెంబు ।
గగనలక్ష్మిచేతి పూచండ్లు పాంధగర్వాతి శయము
శృంగకాంతుండు వేయు ఫిరంగిగుండు!
సుందరాకృతిదగనిండు చందురుండు
కాయజుమేనమామ కలకంఠుని యౌదల పువ్వువాహినీ
నాయకుకూర్మి పట్టినలినాక్షుని ముద్దు మరందికౌముదీ
ప్రాయపుదుంపకలువలకు బంధుజనుండు చకోరజీవనో
పాయము ఔషదంబు శితభానుడుగానక వచ్చె తూర్పునను
కమల ములు క్రుంగకలువలెసగంగ పయోనిధుల్పొంగ రాళ్లు గరుగంగ
చక్రవాకముల దరంగ పాంధ సంఖంబెదరంగరంగు
కురంగధరుండుదయించె తూర్పునన్

సీ- పతివచ్చె నన్నిశా సతి నెన్నొసలవేడ్క ।
।౯౧। దిద్దినశిందూరతిలకమనగ
నుపరతివచ్చె సంబోగిపూర్వదిగ్జ్వాల।
చాతబట్టినమణి జ్యోతియనగ
విభురాకగనియభ్రవీదితార్కలగుంపు।
సవరించు పాటలి శయ్య యనగ

విరకజనముల నిప్పల కొరివి యనగదోచెపూర్ణేందు
బింబంబు తూర్పు దిశను

దర్వు అట ॥
।౯౨ చందమామా నన్నే చేదీచందమా । పోపాపజాతి ।చందమామా
నన్నేచేదిచందమా ..
ముందుమాతోబుట్టినీకిది అందమా। పోపాపజాతి। చందమామా
వద్దు రాయింతా నిర్దయావద్దురా । నావంటి ముగ్ధరాలా నేచెదెం
తోపద్దురాయేమి గద్దూర । చందమామా ॥ ......
కన్నెలారా యెందూ కేయీా వెన్నెలా । చిన్న క్రొన్నెలా వంకాలాగేరు
చిన్నెలా వానీ బాసిన । చందమామా ॥ ......

ము- పోశమ్మా యీా చంద్రుడు చల్లని వాడనిలోకములో అనుకుంటారుగా

।౨౩ నీచల్లనివాడు కాడే వోశమ్మా। చల్లని వాడైతే రాళ్లు యందుకుకరుగుతెవే
వోశమ్మా। తామరకమలములు యెందుకు వాడు తవే వోశమ్మా
చల్లని వాడవంచు జనులెల్లను తింతురు నిన్ను చంద్రమా
చల్లనివాడవైతేజలజంబులువాడునరాళ్లుగరుగునా
తల్లడిలంగ చక్రములు తాపము చేతఘటింప నొందునా
చెలులయిన్ని విద్యలకు చిచ్చులకు ప్పపురాసుధాకరా

సీ- తినలేకవెడ లిగ్రక్కున రాహు యెరుగనీ।
।౨౪ అంగంబు విషమౌట అమృతమౌట
బడలిఖిన్నతనొంది పద్మముల్ యెరుగునీ।
ఛాయవేంద్రం బౌట చల్లనౌట
కవబాసి తిరుగుజక్కువ లెరుంగునీ।
చెలిమి దారుణ మౌట సౌఖ్యమౌట
అలుగోల్పడ్డవు పాధ్యయులెరుంగునీ।
దుర్నీతి వౌట సునీతి వౌట
నేరమెట్టిది యిది నీకు మేరగాదు।
పతుల నెడబాసిసతులను బాధపెట్టి
పౌరుషముగా దలంచి తో భావమునను।
క్రమముగాదిది నీకు నో కమలవైరి
వుదయమ్మైనది మొదలుగు నొక్కపెద్ద!
చవుకి పిల్లని నడ్డంబు చేసినట్టి
వోరిద్విజరాజనేనొంటి నుండువేళ
కొనుట పాంధుల యశుభంబు కొరకుగాద

దర్వు ఆది॥
।౨౫ రాచ బిడ్డవైరమణుల నందరి యాచబూన కిటురాచ మటరా
వోచంద మామయ్యా! రాచంద॥,,,,,,,
అమడులు నీకళలారంగించునెడరమణులనే చనుబ్రతికితవయ్యె యెవోచంద
రహిపతి నిన్ను నేన: పళించు నెడరయబాయ కనీవు బ్రతికి తివయ్యె
యోవోచంద
కొండు గయుడ దక్షుండు శపించిన పాండురోగమున బ్రతికి తివయ్యె యోవో
చంద!

।౨౬ సీ- రాచకులమునబుట్టిరమణులయేచేది
అందమాయిదినీకు చందమామా।
రాత్రిచరింతేరాజందురానిన్ను
పొందుగాదొంగవేచందమామా।
గుణముయించుకలేకగురుసతిపొందిన
నిందెనీకునుచాలుచందమామా।
పరువడిదినములపాము నిన్నంటిన
సఖమాయెనీరూపుచందమామా।
అమరుసంఘంబునీకళలారంగించు
పతులనెడబాపిసతులనుబాధపెట్టి।
క్రమముగాదిదినీకు నోకమలవైరి
చలముమామీదనేటికోచందమామా।

ము- వోశమ్మా యీ చంద్రుణ్ని నేను యెంత తదీదనత్వంచే తవేడు కున్నా!
।౨౭ వాని స్వబుద్ధి మానడే వోశమ్మా। యికను తిట్టకమాననేవోశమ్మా

సీ కాలకంఠుని బందికన్ను గాజేసిన।
।౨౮ సమయమందున నీవు సమయవైతి
అలరాహునిను బట్టి కళలు హరించిన।
సమయ మందు నీవు సమయవైతి ......
అలగురు నీమిద అలగిశపించిన।
సమయమందున నీవు సమయవైతి
అలదేవతలు నీదు కళలు హరించిన।
సమయమందున నీవు సమయవైతి -
అహహనీయాయు వెంతని యనగవచ్చు!
సుదతిరోహిణి మంగళ సూత్రబలిమి
కాక నినుగన్న వారల కడుపుచలవ।
లేక నీవింత పెంపొందలేవు చంద్రా

ము- వోశమ్మా। యీ కొవెలలేమె। యీ చిలుకలేమె। వోశమ్మ యివి అన్ని
నానెంటబడి వస్తున్నవేమె। వోశమ్మా।......

199 అలవలఘూలి కోర్తునేపికాళిహాళా హాళికంగలా ర్తునో
చిలుకలనోరు మూతు నోశశిద్యుతివేడికి మేనుదాతునో
చలమరతేటి నందను నివసంతుని బారికి తాళకుందునో
పాలతుకలార మీరెరుగ బోదురెనా వెత నీనెరుంగుదునూ

ము- వోశమ్మా వీరిని యెవరిని దూషించినా యవరిని భూషించినా
200 యేమిఫలమమ్మా । పడ్డచోటనేవెతుకుకుందా మటెవోశమ్మా॥ .....
లలనా దైవము యెట్లు దలచినపుడే లజ్జింపయింకేటికే
వలలో చిక్కకమున్నే భీష్మకసుతావాసం బుకైపోదునో
తొలుతంగూడిననందనందనుడునాతో పల్కునో పల్కడో
యలనాదీటగువానిపంతములు నేటికీ డేర్చె దో దైవమా

క- నడువడి కొరగా కున్నను।
201 బడుగైనకురూపియైన పామరుడైనన్:
జడుడైన రోగియైనను ।
విడుచుట మర్యదగాదు విభునంగనకున్

ము- అని అన్నట్టుగానే వోశమ్మా స్వామి వారురుక్మిణి దగ్గరను
202 యే ప్రకారంగా వున్నారో చూచి నాల్గుమాటలూ అడివత్తా మటె వోశమ్మా

దర్వు అది ॥
వారెవ్వరేవోయి తనే హరీ । అక్కా వీరంతా యెవ్వరే । యితనే హరీ
చంతనున్న సూదంతనుగూడు కకాంతుకేళియా కాంతములాడెటి
వారెవ్వరేవో॥
మక్కువ తోమాయక్క రుక్మిణి చెక్కిలి నొక్కుక చుతక్కు చున్న వారంతయెవ్వరే।

ము- వోశమ్మా నా మొగుడు గాడే । వోశమ్మా అ ముఖమెమే । అచేతులే
203 మే । అకాళ్లేమే । వోశమ్మా ముఖం పచ్చగా పాలిందేమే ।
వోశమ్మా ఆమందుల మారినా సవతి మంద్దు బెట్టినదే వోశమ్మా॥ .....

ద్వి- చూచినా రటెనంద సుతుడున్న లాగు
204 వోచల్ల భ్రమసినట్లుంది గదమ్మ

వసుధలోపసలగా పరివానికిపుడు
కిసల యాధరులతో క్రీడింపగలిగె
పారుటాకుల శాలపైగప్ప కొన్న
శౌరికి గలిగె కాంచనదు కూలంబు
నెవలిరెక్కలు దాల్చు నీరజాక్షునకు
నవరత్నమణి భూషణం బులు గలిగె
యీపెంపూయీయంపయీవిలా సంబు
యీ పోడి మీ వాడి యీ వున్నతంబు
ప్రొలతిరోచెప్పి చూపగమా కనంగ
నడువనసాధ్యమై యుండి గదమ్మ
యీ రీతిమనమిప్పడీ సమయాన
మేరగాదతని సామి ప్యానకరుగ
శుకవాణి నామనస్సు నిల్వ లేక
పాకవేళపుష్పబాణోద్ధతి చేత
బెదరి తీనత నొంది పిలిచిన గాని
సుదతిరోకన్నెత్తి చూచునటమ్మ
చెలువుడుచెలియని చెలువుడు నాతో
పలుకునోకాని నా భాగ్యమె ట్టిదియొ
కోపంబు వచ్చు నోకొమ్మరోలేక
నా పట్ల దయవుంచి నన్నేలు కొనునో
పొలితిరోదగ్గెరపోదు నొపోయి
పిలతునా నాధునపేరున గూర్చి
కొమరొప్పనట్టెపై కొందునోపట్టి
తమిదీర నాదాహమోహంబులార
ముద్దు బెట్టకవీనిమోవినాపంట
కొద్దినొక్కుదును నాకోర్కెలు ప్పొంగ
యేమిసేయుదును ప్రాణేశుని ముద్దు
మోముజూచితెమరి మోహంబుమించె

యేలీతి తాళుదుయిక మంచిదాయె
రారమ్మ విభుని మర్మంబు గందాము
అనుచు కృష్ణుని వద్దికరిగి యాలేమ
వినుపింప దొణగెవేవేల భంగులను

ము- వోశమ్మా యీ మందుల మారినా సవతి స్వామి వారికి మందుయేమి
205 వింతగా పెట్టినదే వోశమ్మా ॥......
జల్లెడు మొగ్గ శంకుపాడిజీలగ పత్రరసంబుపిప్పలిన్
నల్లని జీలకర్ర నలినారిజవేరును శొంలిమిరయమున్
చల్లతోనూరినా సవతి చాటునవీడెము నుంచి యిచ్చెనో
వల్లభు నన్ను దల్పడి కవానికియేమి వుపాయమేసఖీ
దానిచే మందు మదిలోనదగిలినపుడె। అంతకంతకు తలకెక్కి
అధికమగునెయేమి సేయుదు విరుపు మందెలిగయాండె।
చెప్పగదర మ్మయీ మేలు శాయకమ్మ

ము- వోశమ్మా యీ మందువిరుతా మటే ॥
206 సీ- కస్తూరి జాఫరా కరివేప పత్రంబు।
తాళకంబును శొంలిరేలయిగురు
తామరదుంపయోధవళంపు పుప్పొడి।
పచ్చి పసుపును లేత బసవప.తి
వినరాని మానుపైన నలయింగువరసము।
మెసరతెనె యు కన్నెములగమొగ్గ
గజనిమ్మ ఫలరసము కర్పూరమును దెచ్చి।
కరిమేకపాలతో కలయనూరి
మాధవ స్వామి స్మరణ చే మాత్రచేసి।
యిన్ని మందుల కిదిమేలు ఔషదంబు
విడెములో నుంచి యిచ్చిన ఘడియలోన।
వశ్యుడైవాడు యింటికి వచ్చు నమ్మా।
పచ్చి పసుపును నూనె జాపత్రిరసము।
మర్రిపాలతో మర్ధించి మాత్రజేసి
నేతర.గించి వానికినేర్పునైన।

పైన జల్లిన కొర్కెలు పండునమ్మ
లేత గరికేరుని మ్మాకు నెవలి బొడ్డు।
కర్పురము శొంలి దానిమ్మ కమల యిగురు
తేనెతో గూర్చి మర్ధించితే టదీసి।
విభునకిది మందువినవమ్మ యిందువదన

యాల ఆట ॥

207 మోదామలరా మరునీ వాడి ములు కూలాకోదాగినేను। పాదపద్మముల
కుమ్రొక్కేరా। గోపాలా కృష్ణా। ఆదరించి కౌగలియ్యారా।........
వెన్నూడా నీ మీదా నేనాపన్నూరాలై వచ్చితిననూ్న। కన్నాడా శాయా
వాలాదూరా। వోగోపాలా కృష్ణా। కన్నూలెత్తినన్ను జూడారో

దర్వు ఆట ॥

208 బంగారూపువ్వూల పూజజేతూ। నిన్ను శృంగారముగా కన్నుల నిండాజూతూ!
చంగల్వా పూదండలు నీ మెడవేతూ।
రంగవూడీవెంకాటే శారారానే నీకు మ్రొక్కె బంగారూ పువ్వూల ॥.....
యేదయాలేదూరా నిన్నే మందూ। నీలోభేదమూలేదా నినమ్మియుందు।
నీపాదమూలు కన్నుల నద్దుకొందు।
ఆదిరించేవాడా వాని అయ్యా యోనేనిందూ వచ్చితిబంగారూ ॥.......
తాళలేనూరా నిన్నేడా బాసీ। మదిమేలెంచి చూడారతులా పొంచీ।
నన్నాదు కొంటె నీదేమాటా వాసీ।
కీలించీరతులా నన్ను లాలించి కౌగలించితే బంగారూ ॥.......
పచ్చవిల్తూనీ ఢాకాదు తాళా।
నన్నుగృచ్చి కౌగాలించారా యీవేళా నన్ను నిచ్చనిట్లూ నన్నే చేదిమేలా।
ముచ్చటాదీరా నీ చెక్కి లి ముద్దాడాని చ్చితెనీకు। బంగారూ।......
పాలు పొంగూ వంటి మోహమంటీ।
యేలాగువేగింతు నీవు రానంటే నీ ముచ్చటాలు నా చెవులార వింటే।
గీలించీరాతూలపంటా కెమ్మో వీ నొక్కా నిచ్చితె। బంగారూ ॥.........

దర్వు ఆది ॥

౨౦౯ శరణు శరణు శరణూ । గోపాల కృ.ష్ణా శరణుశరణు శరణు
శరణు శరణు కలివరదము రాంతకగరుడగమనగిరిధర శ్రీ కృష్ణా । శర
దీనరక్ష సురమానితకవి చరమా నసాంబురుహమానసమానా । శర
సమర సమదరిపుమదనకుతాహోల కమలా యుతఘనవిమల శెరీరా శర ॥

ము- వోశమ్మా స్వామి వారికి దణ్ణంపెడుతా మటెవోశమ్మా॥

౨౧౦ దండమయా విశ్వభర । దండమయా పుండరీకదళనేత్ర హరీ
దండమయా కరుణా నిధి । దండమయా నకునిపుడుదండము కృష్ణా

చూర్ణిక

౨౧౧ అహోజయజయదేవా దేవ కీనందనా ।
సనక సనందనాది బృందారకమునిబృందవందిత
పాదారవింద అరవింద మందిర వాసవాసక్షభోగ
భావతజనమనో భిష్టబలభ.దగదా శంఖ చక్రహస్త
హస్తి నీభయా పహార హారకే యూర కోటి రాజ్యమల్లె।
మాతృరత్నమాయా అలంకారసానుంగుణ్య పుణ్య కటాక్ష
దీక్షా దివిశేషశేషశయన శతముఖ ప్రముఖనిఖిల
గీర్వాణ సంస్తూయమాన మానినీమదన గోపాల దేవా ।
నమస్తే నమస్తే నమస్తే నమః॥ ....
మ్రొక్కిన యవ్వరే మనడుమోమటుబెట్టు కచక్క బాయెనా
దిక్కును జూడడాయెనొక దీవెన మాటయు ఆడడాయెవీ
డెక్కడి వైష్ణవుండు మనమేటి కి మ్రొక్కి తిమమ్మఅక్కరో
నిక్కమటంచు మ్రొక్కితిమి నిద్దురబోయినవాని కాళ్లకునూ

ము- వోశమ్మా నిద్దురబోయినవాని కాళ్ల కు మ్రొక్కి నట్లుగానేవుండెగగదె

౨౧౨ వోశమ్మా యీ యనకు మ్రొక్కేకంటెవక బ్రాహ్మడికి శేరు బియ్యం
